దర్శించండి - తరించండి
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
A/c No. 136112010000101, IFSC No. UBIN0813613
Bank:Union Bank of India, Kanipakam
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747

# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176
https://varthaprabha.com
సమగ్ర వార్తా దినపత్రిక
Circulated Telangana & Andhra Pradesh States

Y. Sreedevi
Proprietor
9397317951
Cell: 9515348320
GST : 36AHXPY3131E1ZX
NANDINI MEMENTOS
Corporate Gifting & Printing Services
Specialists in Medals*Gift Items*Shalls
E.mail- nandinimementos2@gmail.com
Chikkadpally, Hyderabad 500 020.

సంపుటి : 23 | సంచిక : 68 | ది.17-5-2024 | విజయవాడ | శుక్రవారం | పేజీలు : 8 | వెల : రూ.3/-

## సీఏఏను ఎవరూ ఆపలేరు : మోడీ



**ఉత్తరప్రదేశ్,మే 16 (వార్తాప్రభ) :** మోడీ వెళ్తే సీఏఏ కూడా వెళ్తుందని కొందరు దుష్ప్రచారం చేస్తున్నారని.. సీఏఏను ఎవరూ ఆపలేరని ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. లోక్ సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఉత్తర ప్రదేశ్ లో ప్రధాని మోడీ పర్యటిస్తున్నారు. అజాంఘర్ లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రధాని మాట్లాడుతూ.. 'ఎక్కడికెళ్లినా ఒకటే మాట వినిపిస్తోంది.. అదే ఫిర్ ఏక్ బార్.. 400 పార్' అని చెప్పారు. దేశ ప్రజలంతా మోడీనే మళ్లీ ప్రధాని అంటున్నారని ఆయన చెప్పారు. పేదల అభివృద్ధి కోసం రాత్రి పగలు కష్టపడుతున్నానని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ అన్నారు. మీ బాధలను ఒక్కొకటిగా తొలగిస్తున్నామని చెప్పారు. మోడీ గ్యారెంటీపై ప్రజలకు నమ్మకం ఉందని.. అందుకు, సీఏఏ చట్టమే ఉదాహరణ అని ప్రధాని చెప్పారు. సీఏఏ కింద భారత్ పౌరసత్వం ఇవ్వడం ప్రారంభమైందన్నారు. దేశంలో వీరంతా చాలా ఏళ్లుగా శరణార్థులుగా ఉన్నారని చెప్పారు. విపక్ష కూటమి ఓటు బ్యాంక్ రాజకీయం చేస్తోందని మోడీ విమర్శించారు. ఇండియా కూటమి పేదల రిజర్వేషన్లను ముస్లింలకు కేటాయిస్తామంటున్నారని.. మైనార్టీలకు బడ్జెట్ లో 50శాతం ఖర్చు చేస్తామంటున్నారని మండిపడ్డారు. 70ఏళ్లుగా హిందువులు, ముస్లింలు అంటూ విభజించి రాజకీయం చేశారని విపక్షాలపై ఫైర్ అయ్యారు. దేశమంతా ఇప్పుడు ఐక్యంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. అయోధ్యలో రామమందిరం ప్రారంభోత్సవంపై కూడా ఇండియా కూటమి విమర్శలు చేసిందని చెప్పారు. ప్రజలంతా బీజేపీ, ఎన్డీఏ కూటమితోనే ఉన్నారని.. మూడోసారి బిజెపి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని ప్రధాని మోడీ చెప్పారు.

# మళ్లీ అధికారంలోకి వస్తున్నాం

- మరోసారి చరిత్ర సృష్టించబోతున్నాం
- ఈసారి 151 కంటే ఎక్కువ సీట్లు వస్తాయి
- ఐప్యాక్ ప్రతినిధులతో సీఎం జగన్ మోహన్ రెడ్డి

**ఆంధ్రప్రదేశ్‌లో మరోసారి వైఎస్సార్‌సీపీ ప్రభంజనం ఖాయమని, మళ్లీ అధికారంలోకి రాబోతోందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. గురువారం మధ్యాహ్నం ఐప్యాక్ ప్రతినిధులతో భేటీ అయిన సీఎం జగన్ ఎన్నికల ఫలితాల్ని అంచనా వేశారు. 'మళ్లీ అధికారంలోకి వస్తున్నాం. మరోసారి చరిత్ర సృష్టించబోతున్నాం. 2019లో 151 సీట్లు, 22 ఎంపీ సీట్లు గెలిచాం. ఈసారి గతంలో కంటే ఎక్కువ సీట్లే గెలుస్తాం. ఏపీలో వైఎస్సార్‌సీపీ ప్రభంజనం సృష్టించబోతోంది.**



**విజయవాడ,మే 16 (వార్తాప్రభ) :** జూన్4వ తేదీన రాబోయే ఏపీ ఫలితాలు చూసి దేశం షాక్ అవుతుంది. ఫలితాల తర్వాత దేశం మొత్తం మనవైపే చూస్తుంది. "ప్రశాంత్ కిషోర్ ఆలోచించలేనన్ని సీట్లు వస్తాయి. ప్రశాంత్ కిషోర్ చేసేది ఏమీ లేదు. అంతా టీమే చేస్తుంది. వచ్చే ప్రభుత్వంలో ఐదేళ్లపాటు ప్రజలకు ఇంకా ఎక్కువ మేలు చేద్దాం. రానున్న రోజుల్లో ఈ ప్రయాణం ఇలాగే కొనసాగుతుందని ఐప్యాక్ ప్రతినిధులతో సీఎం జగన్ అన్నారు. ఏపీ సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ కోసం పొలిటికల్ కన్సల్టెన్సీగా ఐప్యాక్ పని చేసిన సంగతి తెలిసిందే. గురువారం మధ్యాహ్నం బెంజిసర్కిల్‌లో ఉన్న ఇండియన్ పొలిటికల్ యాక్షన్ కమిటీ కార్యాలయానికి వెళ్లిన సీఎం జగన్ మోహన్ రెడ్డి సుమారు అరగంటపాటు అక్కడి ప్రతినిధులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఐ-ప్యాక్ ప్రతినిధులతో సీఎం జగన్ టీం సభ్యులతో సెల్ఫీలు దిగుతూ కాసేపు సరదాగా గడిపారు.



## సీఎం రేవంత్ రెడ్డి రాజీనామా... త్వరలోనే కొత్త వ్యక్తికి బాధ్యతలు



**తెలంగాణ,మే 16 (వార్తాప్రభ) :** తెలంగాణలో లోక్ సభ ఎన్నికలు ముగిసిన తర్వాత ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ కొత్త అధ్యక్షుడి నియామకం ఉండనుంది. ఈ విషయాన్ని ఇప్పటికే కాంగ్రెస్ హైకమాండ్ ప్రకటించింది. జూన్ నెలాఖరులో లోకల్ బాడీ ఎన్నికలు ఉండటంతో ఆలోగానే కొత్త అధ్యక్షుడిని నియమించే అవకాశం ఉంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి త్వరలోనే పీసీసీ అధ్యక్ష పదవికి రాజీనామా చేయబోతున్నారు. దీంతో ఆశావహులు చాలామంది దీనికోసం ప్రయత్నాలు చేస్తున్నారు.

**మంత్రి పదవి కావాలంటున్నాడే..** రెడ్డి సామాజికవర్గానికి చెందిన రేవంత్ ముఖ్యమంత్రిగా కొనసాగుతుండటంతో ఇతర సామాజిక వర్గాలకు పీసీసీ పదవి దక్కే అవకాశం కనపడుతోంది. అయితే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మంత్రి పదవి కావాలని పట్టుబడుతున్నారు. ఆయన సోదరుడు వెంకటరెడ్డి మంత్రిగా ఉండటంతో మంత్రి పదవి దక్కడం కష్టమే అవుతుంది. అయితే పీసీసీ అయినా ఇవ్వాలని పట్టుబట్టే అవకాశం ఉంది.

**భట్టి అడుగుతున్నారే..** ఎస్సీ, ఎస్టీ సామాజికవర్గానికి చెందినవారికి ఇవ్వాలని భావిస్తే భట్టి విక్రమార్కకు అవకాశం ఉండొచ్చు. ముఖ్యమంత్రి పదవి కోసం పోటీపడ్డ భట్టి అదనంగా పీసీసీ బాధ్యతలు ఇవ్వాలని కోరుతున్నట్లు ఆయన సన్నిహితులు చెబుతున్నారు. నాగర్ కర్నూల్ లోక్ సభ సీటు ఆశించిన సంపత్ పేరు కూడా వినపడుతోంది. బీసీ సామాజికవర్గం నుంచి మధుయాష్కీ గౌడ్, మహేష్ కుమార్ గౌడ్, అంజన్ కుమార్ యాదవ్ మధ్య పోటీ ఉండే అవకాశం ఉంది.

**మధు యాష్కీ, సీతక్క..** మధు యాష్కీగౌడ్ రాహుల్ గాంధీకి సన్నిహితుడు కాబట్టి ఆయనకు ఎక్కువ అవకాశాలు కనపడుతున్నాయి. మహేష్, అంజన్ కు రేవంత్ మద్దతు ఉంటుంది. రేవంత్ ఎవరిపేరు ప్రతిపాదిస్తే వారికే పీసీసీ పీఠం దక్కే అవకాశం కనపడుతోంది. మైనార్టీల నుంచి ఇవ్వాలనుకుంటే షబ్బీర్ అలీ పేరు వినపడుతోంది. ఎస్టీ సామాజికవర్గానికి ఇవ్వాలనుకుంటే మంత్రి సీతక్క కు అవకాశం ఉంది.

## గవర్నర్‌ను కలిసిన వైఎస్సార్ సీపీ బృందం



**విజయవాడ,మే 16 (వార్తాప్రభ) :** రాజ్ భవన్లో గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ని మంత్రి బొత్స సత్యనారాయణ ఆధ్వర్యంలో వైఎస్సార్సీపీ బృందం గురువారం కలిసింది. పోలింగ్ రోజు, పోలింగ్ తర్వాత వైఎస్సార్సీపీపై టీడీపీ చేసిన దాడులపై గవర్నర్ అబ్దుల్ నజీరికి ఫిర్యాదు చేశారు. పల్నాడు, అనంతపురం తదితర జిల్లాలలో పోలీసు అధికారుల వైఫల్యం పైనా వైఎస్సార్సీపీ ఫిర్యాదు చేసింది. పోలీస్ అధికారులను ఈసీ మార్చిన చోటే హింసాత్మక సంఘటనలు ఎక్కువ చోటుచేసుకున్నాయని వైఎస్సార్సీపీ నేతలు ఫిర్యాదు చేశారు. చంద్రబాబు ప్రోద్బలంతోనే టీడీపీ కార్యకర్తలు హింసాత్మక ఘటనలకి దిగారని.. చంద్రబాబుతో పాటు ఘటనకి కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో వైఎస్సార్సీపీ పేర్కొంది. మంత్రి బొత్సతో పాటు గవర్నరిని కలిసిన వారిలో మేరుగ నాగార్జున, పేర్ని నాని, లేళ్ల అప్పిరెడ్డి, మోపిదేవి వెంకట రమణ, కావలి మనోహర్ నాయుడు తదితరులు ఉన్నారు.

## ఈసీ ముందుకు ఏపీ సీఎస్, డీజీపీ




**ఢిల్లీ,మే 16 (వార్తాప్రభ) :** ఏపీ సీఎస్ జవహర్ రెడ్డి, డీజీపీ హరీష్ గుప్తా కేంద్ర ఎన్నికల సంఘం ముందు హాజరయ్యారు. రాష్ట్రంలో పోలింగ్ రోజు, ఆ తరువాత హింసాత్మక ఘటనలు చోటు చేసుకోవటాన్ని కేంద్ర ఎన్నికల సంఘం తీవ్రంగా పరిగణించింది. దీనిపై స్వయంగా హాజరై వివరణ ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా. కె.ఎస్. జవహర్రెడ్డి, డీజీపీ హరీశ్ కుమార్ గుప్తాను ఆదేశించింది. ఈ నేపథ్యంలో వారిద్దరూ ఢిల్లీ వెళ్లి ఈసీకి వివరణ ఇచ్చారు. కాగా, పోలింగ్ అనంతరం పల్నాడు, కారంపూడి, చంద్రగిరి, తాడిపత్రిలో ఘర్షణలు చోటు చేసుకున్న విషయం తెలిసిందే. సమస్యాత్మక ప్రాంతాలను ముందుగానే గుర్తించి హెచ్చరించినా స్థానిక పోలీసులు నిర్లక్ష్యంగా వ్యవహరించటాన్ని తీవ్రంగా పరిగ- ణించిన ఈసీ బాధ్యులపై చర్యలు తీసుకోవాలని నిర్ణయించింది. కొంత మంది పోలీసులు ఏకపక్షంగా వ్యవహరించారని, ప్రేక్షక పాత్ర పోషించారని కేంద్ర పరిశీలకులు ఈసీకి నివేదిక ఇచ్చారు. సమస్యాత్మక ప్రాంతాలను ముందుగానే గుర్తించి బందోబస్తు ఏర్పాట్లు చేసినా అక్కడ పోలీసు ఉన్నతాధికారులను ఈసీ హఠాత్తుగా బదిలీ చేయడంతోనే సమస్యలు ఉత్పన్నమైనట్లు అధికార యంత్రాంగం భావిస్తోంది. కొత్త అధికారులకు క్షేత్రస్థాయి పరిస్థితులపై సమగ్ర అవగాహన లేకపోవడంతో కొన్ని చోట్ల ఘర్షణలు చోటు చేసుకున్నట్లు పేర్కొంటున్నారు.

## పల్నాడులో బాంబుల కలకలం

- వైసీపీనేతల ఇళ్ళలో భారీగా పెట్రోల్ బాంబులు, నాటుబాంబులు



**ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జరిగిన ఎన్నికల పోలింగ్ రావణ కాష్టాన్ని తలపించింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అసెంబ్లీ లోక్సభ ఎన్నికల సందర్భంగా చోటుచేసుకున్న ఘర్షణలు అన్ని ఇన్ని కావు. రాష్ట్రవ్యాప్తంగా దాడులు, ప్రతిదాడులు, ఘర్షణలతో రక్తపుటేరులు పారాయి. ముఖ్యంగా పల్నాడు ప్రాంతం దాడులతో అట్టుడికింది.**

-పల్నాడు జిల్లా,మే 16 (వార్తాప్రభ) :

**పిన్నెల్లి గ్రామంలో నివురుగప్పిన నిప్పులా పరిస్థితి..** పల్నాడు జిల్లా పిన్నెల్లిలో ఇప్పటికీ టిడిపి, వైసిపి శ్రేణుల మధ్య గొడవలు చల్లారలేదు. అక్కడ 144సెక్షన్ విధించినప్పటికీ పరిస్థితులు ఇంకా పూర్తిగా అదుపులోకి రాలేదు. పల్నాడు జిల్లా పిన్నెల్లి గ్రామంలో పరిస్థితి ఇంకా నివురు గప్పిన నిప్పులా ఉంది. ఈ ఎన్నికలలో పోలింగ్ సందర్భంగా పోలీసులు అదనపుబలగాలను మోహరించి ఎన్నికలు ప్రశాంతంగా ముగిసేలా చర్యలు తీసుకున్నప్పటికీ, పోలింగ్ ముగిసిన తర్వాత ఇరువర్గాల మధ్య చోటుచేసుకున్న ఘర్షణలు రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశం అయ్యాయి.

**వైసీపీ నేతల ఇళ్ళలో పెట్రోల్ బాంబులు, నాటు బాంబులు..** అయితే ఇరు పార్టీ నేతల ఫిర్యాదులతో అసలు గొడవలకు కారణమైన నాయకులను అరెస్టు చేయడానికి పిన్నెల్లి గ్రామంలో నేడు పోలీసులు సోదాలు నిర్వహించారు. ఈ సోదాలలో వైసిపి నేతల ఇళ్లల్లో పెట్రోల్ బాంబులు, నాటు బాంబులు పెద్ద సంఖ్యలో బయటపడటంతో పోలీసులు సైతం షాక్ కు గురయ్యారు. ఈ బాంబులను పోలింగ్ రోజు ఉపయోగించి ఉంటే గ్రామంలో భారీ విధ్వంసం జరిగేదని పోలీసులు అభిప్రాయపడుతున్నారు.

**పిన్నెల్లి అత్యంత సమస్యాత్మక ప్రాంతం.. అక్కడ దాడులు మామూలే..** పల్నాడులోని మాచవరం మండలంలో ఉన్న పిన్నెల్లి గ్రామం అత్యంత సమస్యాత్మకమైన ప్రాంతమని ఎన్నికల అధికారులు పేర్కొని అక్కడ కట్టుదిట్టమైన భద్రతా వ్యవస్థను ఏర్పాటు చేశారు. 2019 ఎన్నికల తర్వాత వైసిపి ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత గ్రామంలో పెరిగిన గొడవలు కక్షలకు కారణం అయ్యాయి. వైసీపీ టిడిపి నేతల మధ్య తరచూ ఘర్షణలు, ఒకరిపై ఒకరు దాడి చేసుకోవడం వంటి ఘటనలు అనేకం చోటు చేసుకున్నాయి.

**గ్రామాల నుండి వెళ్ళిపోయిన టీడీపీ నేతలు, కోర్టు చొరవతో మళ్ళీ గ్రామాలకు రాక..** టిడిపి నేతల పైన దాడులు పెరగడంతో పోలీసులు కూడా వారికి రక్షణ కల్పించలేకపోవడంతో అనేకమంది టీడీపీ నేతలు పిన్నెల్లి గ్రామంలో నివసించలేక హైదరాబాద్, గుంటూరు వంటి ప్రాంతాలకు వెళ్లి తలదాచుకున్నారు. చివరకు హైకోర్టు ఆదేశాలతో పోలీసులు వీరికి రక్షణ కల్పించిన తర్వాత టిడిపి నేతలు మళ్లీ తిరిగి గ్రామానికి వచ్చారు.

**బాంబులను గుర్తించి కేసులు నమోదు చేసిన పోలీసులు..** 2019 ఎన్నికల తర్వాత నుండి రగిలిపోతున్న పిన్నెల్లి ఇప్పుడు ఈ ఎన్నికల సమయంలో రావణ కాష్టాన్ని తలపించింది. ఒకరిపై ఒకరు దాడులు, ప్రతి దాడులు చేసుకోవడంతో తనిఖీలు జరిపిన పోలీసులు వైసీపీ నేతలు ఇళ్లల్లో ఉన్న బాంబులను గుర్తించి వాటిని స్వాధీనం చేసుకున్నారు. కేసులు నమోదు చేసి అరెస్ట్ చేశారు.

## ఏపీలో పథకాల లబ్దిదారులకు గుడ్ న్యూస్ - నిధుల విడుదల మొదలు..!




**విజయవాడ, మే 16 (వార్తాప్రభ) :** ఏపీలో ఎన్నికల సందర్భంగా సంక్షేమ పథకాల నిధుల విడుదలకు బ్రేక్ పడింది. ఎన్నికల కోడ్ అమల్లో ఉండటంతో భారీ ఎత్తున పథకాల నిధుల విడుదలకు ఈసీ నో చెప్పింది. ఇప్పుడు ఎన్నికల పోలింగ్ ముగియడంతో ఆయా పథకాలకు నిధుల విడుదల ప్రారంభమైంది. ఈసీ నుంచి ఇప్పటికే అనుమతి రావడంతో తొలుత కొన్ని పథకాలకు నిధుల్ని విడుదల చేస్తున్నారు. దీంతో ఆయా పథకాల లబ్దిదారుల ఖాతాల్లో ఇవాళ్టి నుంచి నిధులు పడనున్నాయి.. రాష్ట్రంలో ఈ ఏడాది జనవరి నుంచి ప్రత్యక్ష నగదు బదిలీ పథకాలకు ఇస్తున్న నిధులు విడుదల కాలేదు. దీంతో లబ్దిదారుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ నేపథ్యంలో సీఎస్ ఆదేశాల మేరకు పథకాలకు నిధుల విడుదల ప్రారంభించారు. ముందుగా ఆసరాకు రూ.1480 కోట్లు, జగనన్న విద్యాదీవెన కు రూ.502 కోట్లు విడుదల చేశారు. మిగిలిన పథకాలకూ వరుసగా నిధులు విడుదల కానున్నట్లు తెలుస్తోంది. రెండు మూడు రోజుల్లో నిధుల విడుదలను పూర్తిచేసేందుకు ప్రభుత్వం సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. పోలింగ్ కు ముందు డీబీటీ నిధుల విడుదలను ఎన్నికల సంఘం అడ్డుకోవడంతో ఆ తర్వాత నిధులు జమ చేసేందుకు అధికారులు ఏర్పాట్లు చేసుకున్నారు. ఈ మేరకు నిధుల విడుదల ప్రారంభమైనట్లు అధికారులు తెలిపారు. రాజకీయ కారణాలతో ఆగిన రూ.14 వేల కోట్ల నిధులు ఇప్పటికైనా విడుదల కానుండటంతో లబ్దిదారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## తెలంగాణలో త్వరలో మోగనున్న ఎన్నికల నగారా..!




**తెలంగాణ,మే 16 (వార్తాప్రభ) :** త్వరలో తెలంగాణలో లోక్ బాడీ ఎన్నికల నగారా మోగనుంది. అన్ని ఒకే అయితే జూన్ లేదా జూలైలో స్థానిక సంస్థల ఎన్నికలు జరిగే అవకాశం ఉంది. బీసీ రిజర్వేషన్లపై బీసీ కమిషన్ కసరత్తు ప్రారంభించింది. బీసీ కమిషన్ ఛైర్మన్, సభ్యులు స్థానిక సంస్థల్లో బీసీల రిజర్వేషన్లపై చర్చిస్తున్నారు. స్థానిక సంస్థల్లో బీసీల రిజర్వేషన్లు బీసీ కమిషన్ లెక్కల ప్రకారం ఉండాలని సుప్రీం కోర్టు గతంలో తీర్పు ఇచ్చింది. ఇందుకు అనుగుణాంగానే బీసీ కమిషన్ కసరత్తు చేస్తోంది. ఇందులో భాగంగా గత 3 స్థానిక సంస్థల ఎన్నికల వివరాలు, రిజర్వేషన్లు, జనామా, ఓటర్ లిస్ట్ వివరాలు అందించాలని పంచాయతీ రాజ్ శాఖను బీసీ కమిషన్ కోరింది. రాష్ట్రంలో లోక్ సభ ఎన్నికలు ముగిశాయి. అయితే లోక్ సభ ఏడో దశ పోలింగ్ జూన్ 1న జరగనుంది. జూన్ 4న ఫలితాలు రానున్నాయి. ఆ తర్వాత సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం యోచిస్తోంది. సీఎం రేవంత్ రెడ్డి లోక్ సభ ఎన్నికల ప్రచారం సందర్భంలో స్థానిక సంస్థల ఎన్నికలపై కీలక వ్యాఖ్యలు చేశారు. జూన్ లోనే లోక్ బాడీ ఎన్నికలు నిర్వహిస్తామని చెప్పారు. రాష్ట్రంలోని బీసీ లెక్కలు తేలకపోవడంతో ఎన్నికలకు కాస్త సమయం పట్టొచ్చని భావిస్తున్నారు. తెలంగాణలో కుల గణన చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకు రూ.150 కోట్లు కేటాయించారు. కుల గణన చేసిన తర్వాత ఎన్నికలు నిర్వహిస్తారా లేక ఎన్నికల తర్వాత కుల గణన చేస్తారా అనేది స్పష్టత లేదు. గతంలో తెలంగాణలో సమగ్ర కుటుంబ సర్వే నిర్వహించారు. ఇది ఒక్క రోజులోనే పూర్తి చేశారు. ఇప్పుడు కూడా రాష్ట్రంలో కులగణన అలానే చేయాలని డిమాండ్ ఉంది. కుల గణనకు ముందు చేపట్టాల్సి పనులు ఉంటాయని.. దీని కోసం నెల రోజుల సమయం పడుతుందని బీసీ వెల్ఫేర్ అధికారులు చెబుతున్నారు. కులగణన కోసం నోడల్ ఏజెన్సీల ఎంపిక, ఆల్ పార్టీ మీటింగ్, ప్రజా సంఘాలతో మీటింగ్, మేధావులు అభిప్రాయాలు కూడా తీసుకోవాలని వారు చెబుతున్నారు.

## ఏపీలో ఇసుక తవ్వకాలపై సుప్రీం కీలక ఆదేశాలు..!



**న్యూఢిల్లీ, మే 16 (వార్తాప్రభ) :** ఏపీలో అక్రమ ఇసుక తవ్వకాల ఆరోపణలు వెల్లువెత్తిన నేపథ్యంలో గతంలో జాతీయ హరిత ట్రైబ్యునల్ తో పాటు సుప్రీంకోర్టులోనూ దాఖలైన పిటిషన్లపై విచారణ జరిగింది. గతంలో విచారణ సందర్భంగా అక్రమ ఇసుక తవ్వకాలు వెంటనే ఆపేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని సుప్రీంకోర్టు ఆదేశించింది. అయినా పలు చోట్ల ఇంకా తవ్వకాలు సాగుతున్నాయనే ఆరోపణలు రావడంతో సుప్రీంకోర్టు సీరియస్ అయింది. ఇవాళ ఏకంగా ఇసుక తవ్వకాలపై సుప్రీంకోర్టు మార్గదర్శకాలు జారీ చేసింది. ఏపీలో అక్రమ ఇసుక తవ్వకాలను అడ్డుకోవడంలో ప్రభుత్వం విఫలమైందని భావిస్తున్న సుప్రీంకోర్టు.. దీనిపై కేంద్ర పర్యావరణ మంత్రిత్వశాఖతో పాటు పోలీసులకూ కీలక మార్గదర్శకాలు జారీ చేసింది. ఇసుక తవ్వకాలపై వచ్చే ఫిర్యాదుల పరిష్కారానికి జిల్లా స్థాయిలో పోలీసు అధికారులతో కమిటీలు ఏర్పాటు చేయాలని సుప్రీంకోర్టు ఆదేశాలు ఇచ్చింది. ఈ కమిటీలు ఎప్పటికప్పుడు అక్రమ ఇసుక మైనింగ్ పై ఫిర్యాదులను స్వీకరించి చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. అలాగే కేంద్ర పర్యావరణ మంత్రిత్వ శాఖ కూడా ఏపీలో ఇసుక తవ్వకాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ తనిఖీలు నిర్వహించాలని సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది. వీటిపై రాష్ట్ర అధికారులకు సమాచారం ఇవ్వాల్సిన అవసరం కూడా లేదనిసుప్రీంకోర్టు తెలిపింది. కోర్టు ఉత్తర్వులు ఉల్లంఘిస్తే తీవ్ర చర్యలకు వెనుకాడవద్దని కూడా ఆదేశాలు ఇచ్చింది. జూన్ 9లోపు తమ ఆదేశాల అమలుపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అఫిడవిట్లు దాఖలు చేయాలని సుప్రీంకోర్టు ఆదేశించింది.

## తప్పు చేసిన పోలీసు అధికారులపై కేసులు నమోదు చేసి విచారణ జరపాలి : టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు

**అమరావతి ,మే 16 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో పోలింగ్ అనంతరం వైసీపీ రౌడీల దాడులను కంట్రోల్ చేయడంలో పోలీసులు విఫలం అవుతున్నారని టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ఇప్పుడు ఈ హింస ప్రశాంతమైన విశాఖకు కూడా చేరిందని, నగరంలోని నార్త్ నియోజకవర్గంలో వైసీపీ ఇచ్చిన డబ్బులను నిరాకరించి, టీడీపీకి ఓటు వేశారన్న కారణంతో నలుగురిపై దారుణంగా దాడిచేశారన్నారు. ఆడవాళ్లపై కూడా పాశవిక దాడికి పాల్పడ్డారు. వైసీపీ మూకలు చేస్తున్న దాడుల విషయంలో పోలీసులు ఉదాసీనంగా వ్యవహరించడం వల్లనే శాంతి భద్రతల సమస్యలు తలెత్తుతున్నాయి. పల్నాడులో ఇప్పటికీ సమస్య పరిష్కారం రాలేదు. వైసీపీ రౌడీ మూకలు ఇళ్లలో బాంబులు, మారణాయుధాలు పెట్టుకుని దాడులకు తెగబడుతున్నారు. పోలీసులు పూర్తి స్థాయిలో తనిఖీలు నిర్వహించి గూండాలను అరెస్టు చేయాలి. మాచర్లలో మారణహోమానికి కారణం అయిన ఎమ్మెల్యే పిన్నెల్లిపై కేసులు పెట్టి వెంటనే అరెస్టు చేస్తే తప్ప అక్కడ దాడులు ఆగే పరిస్థితి లేదు. అలాగే విజయవాడ భవానీపురంలో పోలింగ్ రోజు జరిగిన దాడి కేసులో నిందితుడు పోలీసుల అదుపులో ఉన్న వైసీపీ నేత స్టేషన్ నుంచి పారిపోవడం పోలీసుల ఉదాసీన వైఖరికి నిదర్శనం. రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన ఎన్నికల హింసలో నిందితులపై కఠిన సెక్షన్ల కింద కేసులు నమోదు చేసి జైలుకు పంపాలి. తప్పు చేసిన పోలీసు అధికారులను బదిలీ చేయడమే కాకుండా వారిపై కూడా కేసులు నమోదు చేసి విచారణ చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ప్రకటన

**ఒరిజినల్ సేల్ డీడ్ పోయినది..**

S.శోభా రాణి W/o : S.శ్రీనివాస్ R/O : హైదరాబాద్ అను నేను రిజిస్టర్డ్ భూమి యొక్క నా ఒరిజినల్ సేల్ డీడ్‌ను పోగొట్టుకున్నాను డాక్యుమెంట్ నంబర్: 2588 ఆఫ్ 2014, ఇది షాద్‌నగర్‌లో రిజిస్టర్ చేయబడింది. అవి ఎవరికైనా దొరికిన, కనపడిన దయచేసి మాకు తిరిగి ఇవ్వండి. సంప్రదించవలసిన సెల్ నెంబర్ : 9346685654.

# మత్స్యకారుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం వీడాలి..

● వేట నిషేధ పరిహారం తక్షణమే అందించాలి... ● సిపిఎం డిమాండ్



**కాకినాడ, మే 16 (వార్తాప్రభ) :** మత్స్యకారుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం వీడాలని, తక్షణమే వేట నిషేధ పరిహారం అందించాలని సిపిఎం కాకినాడ నగర కమిటీ డిమాండ్ చేసింది. గురువారం మధ్యాహ్నం సిపిఎం నగర కన్వీనర్ పలివెల వీరబాబు కాకినాడ ఏటిమొగ రోడ్ లో కొంత మంది మత్స్యకారులను కలుసుకుని మాట్లాడారు. ఒక ప్రక్క ధరలు విపరీతంగా పెరిగిపోతూ ఉంటే కుటుంబ జీవనం కష్టంగా ఉందని మత్స్యకారులు వాపోయారు. వేట నిషేధం మొదలైన మొదటి వారంలోనే పరిహారం అందించాలని వారు కోరారు. బోటులో పనిచేసే వారందరికీ పరిహారం ఇవ్వాలన్నారు. ఈ సందర్భంగా పలివెల వీరబాబు మాట్లాడుతూ ఏప్రిల్ 15 న వేట నిషేధం ప్రారంభం అయితే నెల రోజులు గడిచినా పరిహారం ఊసే లేదన్నారు. ఎన్నికల నిబంధనలకు, మత్స్యకారుల పరిహారానికి సంబంధం లేదన్నారు. మత్స్యశాఖ అధికారిని సంప్రదించగా మత్స్యకారుల వివరాల సేకరణకు ప్రభుత్వం నుండి ఆదేశాలు రాలేదని చెప్పారని తెలిపారు. 61 రోజుల జీవనానికి కేవలం 10,000రూ. ఇస్తారని అదీ కూడా సకాలంలో ఇవ్వకపోవడం దారుణమన్నారు. మత్స్యకారుల ప్రాణాలు పణంగా పెట్టి వృత్తి చేస్తారని, వారి కృషి వల్ల ప్రభుత్వానికి విదేశీ కరెన్సీ కూడా సమకూరుతుందన్నారు. ఇప్పటికనా అధికారులు స్పందించి తక్షణమే మత్స్యకారులకు వేట నిషేధ పరిహారం అందించాలని లేనిపక్షంలో సిపిఎం ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామన్నారు. పెరిగిన ధరలను బట్టి వేట నిషేధ పరిహారం 20,000రూ. ఇవ్వాలని సిపిఎం కోరుతుందన్నారు.

# ఘనంగా లక్ష్య ఇంటర్నేషనల్ పాఠశాల సమ్మర్ క్యాంప్ ముగింపు వేడుకలు..



**కాకినాడ,మే 16 (వార్తాప్రభ) :** లక్ష్య ఇంటర్నేషనల్ పాఠశాల ప్రాంగణంలో కిండర్ వండర్ సమ్మర్ క్యాంప్ ముగింపు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా కాకినాడ జిల్లా కలెక్టర్ జె. నివాస్ విచ్చేశారు. ముందుగా ఆదిత్య విద్యాసంస్థల ఛైర్మన్ ఎన్. శేషారెడ్డి, లక్ష్య ఇంటర్నేషనల్ పాఠశాల డైరెక్టర్ డా. ఎన్ సుగుణా రెడ్డి, పాఠశాల ప్రిన్సిపాల్ వందనా బోహ్రా, సమక్షంలో జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని దేవుని శ్లోకంతో ప్రారంభించారు.ఆదిత్య విద్యాసంస్థల ఛైర్మన్ ఎన్. శేషారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులలో సృజనాత్మకతను వెలికితీయడానికి, వారికి మానసిక ఉత్సాహాన్ని కలిగించడానికి ఇటువంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని ఆయన తెలిపారు.ముఖ్య అతిధిగా విచ్చేసిన కాకినాడ జిల్లా కలెక్టర్ జె. నివాస్ మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగివున్న సృజనాత్మకతను వెలికితీయడానికి మరియు వారిలో నాయకత్వ లక్షణాలను మెరుగు పరుచుకోవడానికి ఇటువంటి క్యాంప్స్ ఎంతగానో ఉపయోగపడతాయని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగంగా లక్ష్య ఇంటర్నేషనల్ పాఠశాల డైరెక్టర్ డా. ఎన్ సుగుణ రెడ్డి మాట్లాడుతూ సమ్మర్ క్యాంప్ లో నేర్చుకున్న వివిధ అంశాలను ప్రతీ ఒక్కరూ జీవితంలో సద్వినియోగ పరుచుకోవాలని, తార్కికశక్తిని, దేహధారుద్యాన్ని, ఆధ్యాత్మిక శక్తిని, సృజనాత్మకత, గాన నైపుణ్యం మొదలైన విభాగాలలో వారి అభిరుచులను పెంపొందించుకోవడానికి ఈ "సమ్మర్ క్యాంప్' ఎంతగానే ఉపయోగపడుతుందని మరియు విద్యార్థులకు సంగీతం, కుకింగ్, పిరమిడ్స్, శ్లోకాలు, స్విమ్మింగ్, రైఫిల్ షూటింగ్, నృత్యం, కోడింగ్, స్టోరీ టెల్లింగ్, గుర్రపు స్వారీ మొదలైన విభాగాలలో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల సమక్షంలో సరియైన శిక్షణ ఇవ్వబడిందని ఆమె తెలిపారు.పాఠశాల ప్రిన్సిపాల్ వందనా బోహ్రా మాట్లాడుతూ సమ్మర్ క్యాంప్ ప్రారంభం నుండి ఎంతో ఉత్సాహంగా జరిగిందని, విద్యార్థినీ విద్యార్థులు అన్ని విభాగాలను ఎంతో క్రమశిక్షణతో నేర్చుకున్నారని మరియు విద్యార్థినీ విద్యార్థులకు సకాలంలో అవసరమైన పౌష్టిక ఆహారం, రుచికరమైన స్నాక్స్ అందించబడ్డాయని, ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థినీ విద్యార్థులు ఒత్తిడిని అధిగమించి, తమ భవిష్యత్తుకు చక్కటి దిశానిర్దేశం ఏర్పాటు చేసుకోవడానికి ఇటువంటి సమ్మర్ క్యాంప్స్ చాలా ఉపయోగపడతాయని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థిని విద్యార్థులు పలు గీతాలను, శ్లోకాలు ఆలపించి, వివిధ రకాల నృత్య ప్రదర్శనలు చేసి, మరియు విభిన్న రీతులలో విలురకాల పిరమిడ్స్ నిర్మించి అందరినీ ఆశ్చర్యపరిచారు. ఈ క్యాంప్ లో భాగంగా విద్యార్థులు తయారు చేసిన కళాఖండాలు, రూపొందించిన చిత్రాలు చూపరులకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి మరియు విద్యార్థినీ విద్యార్థులు నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలను చూసి ప్రతీ ఒక్కరూ ఎంతగానో ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమములో విద్యార్థినీ విద్యార్థుల మాతృ మూర్తుల నృత్య ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. విద్యార్థుల తల్లిదండ్రులు ఇంత చక్కటి కార్యక్రమాలు ఏర్పాటు చేసి తమ పిల్లల భవిష్యత్తుకు బంగారు బాటను ఏర్పాటు చేస్తున్న లక్ష్య ఇంటర్నేషనల్ పాఠశాల యాజమాన్యం వారికి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. మరియు తమ పిల్లల యొక్క ప్రదర్శనలు చూసి ఎంతగానో మురిసిపోయారు.

# పాల ఉత్పత్తిదారుల అభ్యున్నతి ఆర్థికాభివృద్ధికి కృషి

● కృష్ణా మిల్క్ యూనియన్ ఛైర్మన్ చలసాని



**పెడన,మే 16 (వార్తాప్రభ) :** జిల్లాలోని పాల ఉత్పత్తిదారుల అభ్యున్నతి ఆర్థికాభివృద్ధి మెరుగుపడేందుకు మరిన్ని చర్యలు చూసుకుంటున్నామని కృష్ణా మిల్క్ యూనియన్ జిల్లా ఛైర్మన్ చలసాని ఆంజనేయులు అన్నారు.చిగురుకోట లింగాల పాల ఉత్పత్తి దారుల సహాయక సహకార సంఘాలను ఛైర్మన్ చలసాని గురువారం సందర్శించి పాల ఉత్పత్తి దారుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. పలు సూచనలు సలహాలు అందజేశారు. ఉత్పత్తిదారులకు మేలైన యాజమాన్య పద్ధతులు మెరుగైన పశుపోషణ కు సంబంధించి పలు సూచనలు చేశారు. ఈసందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ పాల ఉత్పత్తి దారుల సంక్షేమానికి కృష్ణా మిల్క్ యూనియన్ అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెట్టిందని తెలిపారు. పాల ఉత్పత్తిదారులకు ప్రతి నాలుగు మాసములకు 10శాతం చొప్పున ధర వ్యత్యాసం(బోనస్) పంపిణీ చేయడం జరుగుతున్నది అనిఅన్నారు.క్షీర బంధు కళ్యాణమస్తు ప్రతిభ వంటి పథకాలతో పాటు పశువులకు ఉచితంగా పశు వైద్య శిబిరాలు జలగ మందు అందిస్తున్నామని తెలిపారు.రాయితీ పై 20 శాతం ప్రోటీన్ కలిగిన పశుదాణా పశువులకు మేలుజాతి కృత్రిమ గర్భోత్పత్తి సేవలు రూ.50 లకే చేయడం జరుగుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుడ్లవల్లేరు పాల శీతలీకరణ కేంద్రం మేనేజర్ తోట సత్యనారాయణ సంఘ అధ్యక్షులు లు కాగిత వేంకట సుబ్రహమణ్యం బొబ్బా వెంకటరత్నం సూపర్వైజర్ జి.గోపిరాజు ఎ 1 సెమెన్ వర్కర్ బి నాగేశ్వరరావు కార్యదర్శులు సాయి కృష్ణ కె మురళి బాబు పాల ఉత్పత్తిదారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంఘాల అభివృద్ధికి తోడ్పడుతున్న వారిని శాలువాలతో సత్కరించారు

# భక్తి శ్రద్ధలతో జరుగుతున్న కూరాడ గంగానమ్మ పెద్ద జాతర

● 86సంవత్సరాల తర్వాత కీ. శే మహారెడ్డి సూర్యనారాయణ కృషితో వెలుగులోకి





**పెడన,మే 16 (వార్తాప్రభ) :** గుడ్లవల్లేరు మండలం కూరాడ గ్రామంలో గంగానమ్మ పెద్ద జాతర కార్యక్రమాలు పెద్ద ఎత్తున ప్రారంభమయ్యాయి. ఈనెల 15న ప్రారంభమైన ఈ జాతర మహొత్సవాలు ఆరు రోజులపాటు ఘనంగా జరగనున్నాయి. ఈసందర్భంగా ప్రతిరోజు గ్రామంలో పోతురాజు గెడ ఘటం కుండలను ఊరేగిస్తారు. చివరి రోజు ఆదివారంనాడు ఐదువేల మందికి పైగా అన్న సమారాధన నిర్వహించనున్నారు. అదేరోజు మధ్యాహ్నం నుంచి కొర్ల అంకమ్మ తల్లిని పొలిమేర వరకు సాగనంపనున్నారు. ఈ జాతర మహొత్సవానికి పెద్ద కథే ఉంది. 1933 వ సంవత్సరం వరకు ఈ ఆనవాయితీ కొనసాగింది.ఆ తర్వాత ఎవరూ కూడా ఈ జాతర మహొత్సవం నిర్వహించలేదు.2019 సంవత్సరంలో గ్రామానికి చెందిన మహారెడ్డి సూర్యనారాయణ ఈ విషయమై కూపిలాగి సంబరాలు జరిపేందుకు విశేష కృషి చేశారు. అప్పటికి అమ్మవారి సంబరాలు జరిగి 86 సంవత్సరాలు అవుతుంది. సూర్యనారాయణ జోక్యంతో జాతర మహొత్సవం మళ్లీ ప్రాణం పోసుకుంది. అనుకున్నదే తడవుగా అన్ని సామాజిక వర్గాలను సమీకరించి కమిటీ ఏర్పాటు చేశారు. 2019 సంవత్సరంలో ఘనంగా జాతర మహొత్సవాలను నిర్వహించగా అనంతరం సూర్యనారాయణ దివంగతుతులయ్యారు. ప్రస్తుతం ఆ సంబరాలను కమిటీ సభ్యులు భుజాన వేసుకుని ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాటు చేశారు. కమిటీ సభ్యులుగా గౌరీ వీర వెంకటరత్నరావు చిలకుర్తి రాంప్రసాద్ మాదాసు ప్రసాద్ మహారెడ్డి మురళీకృష్ణ రావు దండుబోయిన శ్రీనివాసరావు మద్దాల నాని శాఖమూరి సుబ్బారావు లు వ్యవహరిస్తున్నారు. ఈ ఆరు రోజులపాటు గ్రామం వేలాది మంది బంధుమిత్రులతో సందడి సందడిగా మారనుంది.

# ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శ్రీ వాసవీ మాతకు ప్రత్యేక పూజలు అభిషేకాలు





**పెడన,మే 16 (వార్తాప్రభ) :** పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో స్థానిక శ్రీ వాసవి క్షేత్రము నందు ఏప్రిల్ నెలలో నిర్వహించిన మహాకుంభాభిషేకం కార్యక్రమం నేటికీ 41 రోజులు పూర్తయిన సందర్భాన్ని పురస్కరించుకొని శ్రీ వాసవి క్షేత్రము నందు గోపూజ, గణపతి పూజ పంచగవ్యం, మండపారాధన శ్రీ వాసవి మాతకు 21 ద్రవ్యములతో అభిషేకములు ప్రత్యేక పూజలు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి హెూమం తదితర పూజ కార్యక్రమాలను పెడన పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు డా. కొల్లూరి చిన్నా మంజులత దంపతులు వారి కుమార్తె ప్రేమాన్విత లచే శ్రీ వాసవి క్షేత్రం ప్రధాన అర్చకులు స్వర్ణ సాయిబాబు ఆరుగురు రుత్విజులతో అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ పెడన పట్టణ మండలంలో ఉన్న ఆర్యవైశ్య సంఘీయుల 300 మంది పేర్లు గోత్రనామాలు పూజలు నిర్వహించారు. పట్టణ శ్రీ వాసవి మహిళా మండలి వారు లలిత పారాయణం చదివారు. పెడన పట్టణ పరిసర ప్రాంత ఆర్యవైశ్య సోదర సోదరీమణులు అధిక సంఖ్యలో విచ్చేసి శ్రీ వాసవి మాతను దర్శించుకున్న భక్తులకు పట్టణ ఆర్యవైశ్య సంఘం వారు తీర్థ ప్రసాదములు అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆర్గనైజింగ్ కార్యదర్శి కొల్లూరి రాజా ఉపాధ్యక్షులు చిలకల శ్రీనివాస్ గుప్తా కార్యదర్శి జవాజి నాగు కార్యవర్గ సభ్యులు భోదినపల్లి సాంప్రసాద్ సభ్యులు కొల్లూరి భాస్కర్ శ్రీ వాసవి మహిళా మండలి గౌరవ సలహాదారులు కొల్లూరి మంజులత అధ్యక్షురాలు తమ్మన లక్ష్మీ తయారు కార్యనిర్వాహక అధ్యక్షురాలు కొమ్మూరు విజయ దుర్గ ఉపాధ్యక్షురాలు కొమ్మూరి సుమన సభ్యులు కొల్లూరి పద్మ, కొల్లూరి అపర్ణ కొల్లిపర సుందరి, పొట్టూరి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# 18నుండి అన్నవరం శ్రీ సత్యనారాయణ స్వామి వారి దివ్య కళ్యాణ మహొత్సవాలు..



**అన్నవరం,మే 16 (వార్తాప్రభ) :** ప్రముఖ పుణ్యక్షేత్రం అన్నవరం శ్రీ వీర వేంకట సత్యనారాయణ స్వామి వారి వార్షిక దివ్య కళ్యాణ మహొత్సవాలు ఈనెల 18వ తేదీ శనివారం నుంచి 24వ తేదీ శుక్రవారం వరకు జరుగనున్నాయి.18న స్వామి, అమ్మవార్లను పెండ్లికుమారుడు పెండ్లికుమార్తెలను చేయుట, ఎదుర్కోలు ఉత్సవం,19న శ్రీ స్వామి వారి దివ్య కళ్యాణ మహొత్సవం,గ్రామోత్సవం,20న రావణబ్రహ్మ వాహన సేవ, 21న పండిత సదస్యం,22న స్వామి వారి రథోత్సవం,23న శ్రీ స్వామి వారి చక్రస్నానం,24న శ్రీ పుష్పయాగం జరుగుతాయి.స్వామి వారి కళ్యాణ మహొత్సవాలకు దాదాపు లక్ష మంది భక్తులు విచ్చేస్తారని ఆలయ అధికారులు ఈవో కె.రామచంద్ర మోహన్, డిప్యూటీ ఈవో డీఎల్వీ రమేష్ బాబు అంచనా వేసి ఆమేరకు ఏర్పాట్లు పూర్తి చేశారు.భక్తులకు దర్శనం,ప్రసాదం, అన్న ప్రసాద వితరణ ఏర్పాట్లు చేస్తున్నారు.

# జీవవైవిధ్య పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి - జిల్లా కలెక్టర్ జె.నివాస్



**కాకినాడ,మే 16 (వార్తాప్రభ) :** జీవవైవిధ్య పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలక్టర్ జె.నివాస్ పేర్కొన్నారు. కలెక్టరేట్ లో జిల్లా కలక్టర్ జె.నివాస్..శిక్షణా కలెక్టరు హెచ్ఎస్ భావాన ఇతర అధికారులతో కలిసి జిల్లా స్థాయి పర్యావరణ పోటీలకు సంబంధించిన గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంతర్జాతీయ జీవవైవిధ్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల 19న జిల్లా స్థాయి పర్యవరణ పోటీలను పీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు నిర్వహించడం జరుగుతుందన్నారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జీవవైవిధ్య మండలి ఆధ్వర్యంలో నిర్వహించే ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన కోరారు. 4వ తరగతి నుంచి డిగ్రీ చదువుతున్న విద్యార్థులకు జీవవైవిధ్యం వలన లాభాలు అనే విషయంపై వ్యాసరచన, చిత్రలేఖనం, వృకత్వ పోటీలు నిర్వహిస్తున్నారన్నారు. ఈ పోటీలు ఈ నెల 19వ తేది ఉదయం 8గంటల నుండి 10గంటల వరకు నిర్వహిస్తారని ఇతర వివరాల కోసం 6281158344 ఫోన్ నెంబర్ ను సంప్రదించవచ్చని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలక్టర్ (ట్రైనీ)హెచ్.ఎస్ భావణ, ఆంధ్రప్రదేశ్ నేషనల్ గ్రీన్ కోర్ ప్రాంతీయ సమన్వయకర్త కేసరి శ్రీనివాసరావు, జిల్లా సమన్వయకర్త కె.వి.కె మహేశ్వరరావు, ఎమ్.ఎస్.ఎన్ చారిటిస్ ఎయిడెడ్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎమ్.ఎస్ సుబ్రహ్మణ్యం, క్లస్టర్ సమన్వయ కర్తలు ఎన్. వీరభద్రరావు,వి.ఎస్.వి రమణ మూర్తి,పి.రవిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ఏపీఈఏపీ సెట్(ఎంసెట్) ప్రవేశ పరీక్షలు



**కాకినాడ,మే 16 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రతిష్టాత్మకమైన ఏపి ఈఏపిసెట్-2024 ఆన్లైన్ ప్రవేశ పరీక్ష మొదటి రోజు మే 16వ తేదీ గురువారం నుండి రాష్ట్రవ్యాప్తంగా మరియు హైదరాబాద్లో ప్రశాంతంగా ప్రారంభమైనట్లు ఏపి ఈఏపి సెట్ ఛైర్మన్ మరియు ఉపకులపతి ప్రొ. జివిఆర్. ప్రసాదరాజు తెలిపారు. గురువారం ఉపకులపతి ప్రొ.జీవిఆర్. ప్రసాదరాజు యూనివర్శిటీ అధికారులు, ఏపి ఈఏపిసెట్ కన్వీనర్ ప్రొ.కె. వెంకటరెడ్డి, కో-కన్వీనర్లు మరియు కో-ఆర్డినేటర్లతో కలిసి పరీక్ష నిర్వహణా తీరును పరిశీలించారు.మొదటి రోజు గురువారం రాష్ట్రవ్యాప్తంగా మరియు హైదరాబాద్లో ప్రారంభమైన ఏపి ఈఏపిసెట్ పరీక్ష ప్రశాంతంగా ముగిసినట్లు ఈఏపి సెట్ ఛైర్మన్ మరియు ఉపకులపతి ప్రొ.జివిఆర్. ప్రసాదరాజు తెలిపారు. అగ్రికల్చర్ & ఫార్మశీ విభాగానికి సంబంధించి మొదటి రోజు గురువారం ఉదయం 22,140 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 19,982 మంది పరీక్షకు హాజరయ్యారని, 2158 మంది గైర్హాజరైనట్లు కన్వీనర్ ప్రొ.కె. వెంకటరెడ్డి తెలిపారు. మొత్తం 90.25 శాతం మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారన్నారు. అలాగే గురువారం మధ్యాహ్నం 21,877 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 19,904 మంది పరీక్షకు హాజరయ్యారని, 1973 మంది గైర్హాజరు కాగా మొత్తం 90.98 శాతం మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారన్నారు. మొత్తంగా 44,017మంది పరీక్షకు హాజరు కావాల్సి ఉండగా 39,886 మంది పరీక్షకు హాజరయ్యారని, 4131 మంది గైర్హాజరు కాగా 90.61శాతం మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు.అలాగే కాకినాడ జిల్లాలో అగ్రికల్చర్ & ఫార్మశీ విభాగానికి సంబంధించి మొదటి రోజు గురువారం ఉదయం 921 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 819 మంది పరీక్షకు హాజరయ్యారని, 102మంది గైర్హాజరైనట్లు కన్వీనర్ ప్రొ. కె. వెంకటరెడ్డి తెలిపారు. మొత్తం 88.93శాతం మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారన్నారు. అలాగే గురువారం మధ్యాహ్నం 915 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 836 మంది పరీక్షకు హాజరయ్యారని, 79 మంది గైర్హాజరు కాగా మొత్తం 91.37శాతం మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారన్నారు. మొత్తంగా 1836 మంది పరీక్షకు హాజరు కావాల్సి ఉండగా 1655 మంది పరీక్షకు హాజరయ్యారని, 181మంది గైర్హాజరు కాగా 90.14శాతం మంది విద్యార్థులు పరీక్షకు హాజరైనట్లు కన్వీనర్ ప్రొ. కె. వెంకటరెడ్డి తెలిపారు. ఏపి ఈఏపి సెట్ ఛైర్మన్ %d% ఉపకులపతి ప్రొ. జివిఆర్. ప్రసాదరాజు వెంట కన్వీనర్ ప్రొ. కె. వెంకటరెడ్డి, కో-కన్వీనర్లు ప్రొ.ఎన్.మోహన్రావు, ప్రొ. ఎం.నాగేశ్వరరావు, కో-ఆర్డినేటర్లు డా. ఆర్.మధు, డా. ఎన్. సుమతి, డా.కె.కృష్ణభాస్కర్, టిసిఎస్ మరియు ఏపి ఆన్లైన్ అధికారులు ఉన్నారు.

# విద్యార్థులకు విజ్ఞాన శిక్షణ



**కాకినాడ ,మే 16 (వార్తాప్రభ) :** కాకినాడ జిల్లా కేంద్ర గ్రంథాలయంలో నిర్వహించిన వేసవి విజ్ఞాన శిబిరము కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థిని,విద్యార్థులచే ఉదయం 8 గంటల నుండి 9 గంటల వరకు పుస్తక పఠనం కార్యక్రమం నిర్వహించారు.ఉపాధ్యాయులు ఎమ్.సత్య బాల విద్యార్థులకు కమ్యూనికేషన్స్ స్కిల్స్ బోధించారు. ఉపాధ్యాయులు పిఎస్. సుధారాణి విద్యార్థులకు కథలు చెప్పడం మరియు కథలు విద్యార్థులచే చెప్పించడం జరిగినది.ఈ కార్యక్రమంలో స్థానిక పాఠశాలల విద్యార్థిని, విద్యార్థులు 37 మంది పాల్గొన్నారు.

# మండు వేసవి లో పేద చిన్నారులకు మమత పందిరి ఆధ్వర్యంలో పాదరక్షలు పంపిణీ కార్యక్రమం





**హనుమాన్ జంక్షన్, మే 16 (వార్తాప్రభ) :** మమతల పందిరి సేవా సమితి 96వ సేవా కార్యక్రమంలో భాగంగా శనివారం అనగా 18-05-024 నాడు పలు సేవా కార్యక్రమాలు చేసేందకు శ్రీకారం చుట్టారు. మండు వేసవి సందర్భంగా మమతపందిరి సేవా సమితి ఆధ్వర్యంలో పేద కుటుంబాలకు చెందిన చిన్నారులకు పాదరక్షలు అందించనున్నారు. బాపులపాడు మండలం వీరవల్లి, హనుమాన్ జంక్షన్, గన్నవరం విజయవాడ నగరంలోని పలు ప్రాంతాల్లో అంగన్వాడీ పిల్లలకు, మురికి వాడలు , సంచార జాతులు, నిరుపేదకుటుంబాల పిల్లల, కార్మికులు, యాచకులు వ్యాధిగ్రస్తులకు అన్ని రకాల ప్రజలకు చెప్పులను మమత పందిరి సేవా సమితి సభ్యులు స్వయంగా వెళ్లి అందచేయనున్నారు.. మండు వేసవి సందర్భంగా వీరవల్లి ప్రధాన సెంటర్ లో చలివేంద్రం ఏర్పాటు , మజ్జిగ పంపిణీ చేస్తున్న సమయంలో చాలా మంది కాళ్లకి చెప్పులు ధరించకుండా నడుస్తూ ఎండ వేడిమి తట్టుకోలేక పడుతున్న ఇబ్బందులు గమనించి చెప్పులు పంపిణీ చేయాలని సేవా సమితి సభ్యులు నిర్ణయం తీసుకున్నారు మమతల పందిరి సేవా సమితి ప్రతి సభ్యులు నిస్వార్థంగా సేవా చేసేందకు ముందకురావడం అనందంగా ఉందని మమతల పందిరి సేవా సమితి వ్యవస్థాపకులు లంక రమేష్ తెలిపారు. పాదరక్షలు పంపిణీ కార్యక్రమానికి ముందుకు వచ్చి తమ సహాయ సహకారాలు అందిస్తున్న మమత పందిరి పోషకులకు, కార్యక్రమాలు విజయవంతం దిశగా తీసుకువెళ్తున్న అడ్మిన్ టీమ్ తో గ్రూపులోని 4,200 మంది గ్రూపు సభ్యులందరికి లంక రమేష్ ధన్యవాదాలు తెలిపారు.

# అక్రమంగా తరలిస్తున్న 1600 తాబేళ్ల పట్టివేత!



**రంపచోడవరం,మే 16 (వార్తాప్రభ) :** ఏపీలో అక్రమంగా తరలిస్తున్న తాబేళ్లను అటవీశాఖ అధికారులు పట్టుకున్నారు. అల్లూరిజిల్లా రంపచోడవరం మండలం ఫోక్స్‌పేట అటవీ చెక్‌పోస్ట్ వద్ద అక్రమంగా తరలిస్తున్న తాబేళ్లను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. సుమారు 1589 తాబేళ్లను కోనసీమ జిల్లా రామచంద్రపురం నుండి ఏజెన్సీ మీదుగా ఒడిశాకు అక్రమంగా మినీ వ్యాన్‌లో తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను అటవీ శాఖ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. ఫోక్స్ పేట అటవీశాఖ తనిఖీ కేంద్రం వద్ద వాహనాల తనిఖీ నిర్వహిస్తుండగా.. తాబేళ్లు అక్రమ రవాణా చేస్తున్న వాహనాన్ని రేంజ్ అధికారి కరుణాకర్ పట్టుకున్నారు. పట్టుబడ్డ వాహనంలో మినీ వ్యాన్‌లో 30 బస్తాల్లో సుమారు 1600 వరకు తాబేళ్లు ఉన్నాయని కరుణాకర్ చెప్పారు. ఆ తాబేళ్ల విలువ సుమారు రూ.3లక్షల వరకు ఉంటుందని అంచనా వేశారు.

# జాతీయ పురస్కారానికి ఎంపికైన విద్యా రత్న కొల్లి నాగేశ్వరరావు



**జి.కొండూరు,మే 16 (వార్తాప్రభ) :** తెలుగు వెలుగు సాహితీ వేదిక స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యం లో నిర్వహిస్తున్న తెలుగు వెలుగు సాహితీ సాంస్కృతిక ఉత్సవాలు 2024 ను పురస్కరించుకొని ఏర్పాటు చేసిన జాతీయ పురస్కారాలకు గాను ఎన్టీఆర్ జిల్లా జి.కొండూరు గ్రామానికి చెందిన విద్యారత్న కొల్లి నాగేశ్వరరావు కి తెలుగు వెలుగు మహానంది జాతీయ పురస్కారానికి ఎంపికైనట్లు తెలుగు వెలుగు సాహితీ వేదిక జాతీయ ఛైర్మన్ పోలోజు రాజ్ కుమార్ రాష్ట్ర అధ్యక్షులు బ్రహ్మశ్రీ డాక్టర్ అప్పనపల్లి భాస్కరాచార్యులు ప్రకటనలో తెలిపా రు.వివిధ హెూదాల్లో సామాజిక, సాంఘీక,విద్యా సేవా కార్యక్రమాలతో పాటు తెలుగు వెలుగు భాషాభివృద్ధికి తోడ్పడుతున్న కొల్లి నాగేశ్వరరావు ను ఈ పురస్కారానికి ఎంపిక చేసినట్లు తెలిపారు.ఈ నెల 19న ప్రకాశం జిల్లా లోని ఒంగోలులో జరిగే కార్యక్రమంలో అతిథుల చేతుల మీదుగా కొల్లి నాగేశ్వరరావు కి పురస్కారం ప్రధానం చేయనున్నట్లు వారు తెలిపారు.

# అరుదైన శస్త్ర చికిత్స చేసి శిశువుని కాపాడిన మెడికవర్ ఉమెన్ అండ్ చైల్డ్ వైద్యులు



**శేరిలింగంపల్లి,మే 16 (వార్తాప్రభ):**45 రోజుల పసికందుకు యోని అట్రేసియా అరుదైనశస్త్రచికిత్స నుమెడికవర్ ఉమన్ అండ్ చైల్డ్ వైద్యులువిజయవంతంగా నిర్వహించి శిశువును కాపాడారు.అందుకు సంబంధించిన వివరాలను విలేకరుల సమావేశంలో డాక్టర్ మధు మోహన్ రెడ్డిమాట్లాడుతూ.. పుట్టినప్పటి నుండి కొన్ని నెలలు వరకు శిశువు యోని ద్వారా ద్రవము కారిపోతుందన్నారు.కానీ ఈ పాపకు యోని రంధ్రం లేనికారణంగా ద్రవము అంత యోని లో ఉండటం వల్ల ఆమె పొట్ట భాగము పెద్దగా అయ్యి దానివల్ల పాపకు కడుపులో నొప్పి,కిడ్నీలు,ఇతర భాగాలు వాపు రావడం జరుగిందన్నారు.దానివల్ల కిడ్నీల పనితీరు పాడవడం, మూత్రం ఇన్ఫెక్షన్ మొదలైన సమస్యలతో బాధపడుతుంది. చిన్నారి తల్లిదండ్రులు సరైన సమయంలో రావడం శిశువుకి తగిన పరీక్షలు చేయగా రిపోర్టులో యోని రంధ్రం లేదు అని గుర్తించామన్నారు.సర్జరీ గైనకాలజిస్ట్ డాక్టర్ వరలక్ష్మి సహకారంతో ఖచ్చితత్వంతో 2.5 సెం.మీలో యోని యొక్క పునర్నిర్మాణ శస్త్రచికిత్స విజయవంతంగా నిర్వహించడం జరిగిందన్నారు. అనంతరం శిశువు తల్లి తండ్రులు మాట్లాడుతూ అత్యాధునిక సదుపాయాలు, అనుభవజ్ఞులైన డాక్టర్స్ అండ్ నర్సింగ్ సిబ్బంది కలిగిన మెడికవర్ ఉమన్ అండ్ చైల్డ్ హాస్పిటల్స్ వల్లనే పాపని కాపాడుకోగలిగామన్నారు. కార్యక్రమంలో నియోనోటాలజీ అండ్ పీడియాట్రిక్స్ విభాగం అధిపతిహో డాక్టర్ రవీందర్ రెడ్డి, సీనియర్ పీడియాట్రిక్ సర్జన్ డాక్టర్ మధు మోహన్ రెడ్డి , సీనియర్ గైనకాలజిస్ట్ డాక్టర్ వరలక్ష్మి ,సీనియర్ కన్సల్టెంట్ పీడియాట్రిషన్ డాక్టర్హో జనార్దన్ రెడ్డి,అనస్థీషియాలజీ విభాగం డాక్టర్ సంధ్య,హర్షిత పాల్గొన్నారు .

# క్లెయిమ్ చేయని 522 వాహనాల బహిరంగ వేలం



**శేరిలింగంపల్లి,మే 16 (వార్తాప్రభ):**సైబరాబాద్ పోలీసులు సైబరాబాద్ కమిషనరేట్‌లోని మొయినాబాద్ పీఎస్ గ్రౌండ్స్‌లో 522 అబాండన్డ్/క్లెయిమ్ చేయని వివిధ రకాల వాహనాలను వేలం వేయనున్నారు.సైబరాబాద్ (మెట్రోపాలిటన్ ఏరియా) పోలీస్ యాక్ట్ 2004 అర్/ డబ్ల్యూ సెక్షన్ ప్రకారం బహిరంగ వేలం ద్వారా ఈ వాహనాలను వేలం వేయనున్నారు.. హైదరాబాద్ సిటీ పోలీస్ యాక్ట్ 39, 40అండ్ 41.ఈ వాహనాలకు సంబంధించి యాజమాన్యం/హైపోథెకేషన్ హక్కులు కలిగినవారు ఎవరైనా అభ్యంతరం కలిగి ఉంటే, నోటిఫికేషన్ తేదీ నుండి ఆరు నెలల వ్యవధిలో పోలీసు కమిషనర్,సైబరాబాద్ కమిషనరేట్‌లో తమ వాహనాలను క్లెయిమ్ చేయవచ్చని తెలిపారు. వాహనాల వివరాలు మొయినాబాద్ పోలీస్ స్టేషన్ గ్రౌండ్‌లో ఎన్.వీరలింగం, ఎంటీఓ 2 రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్,ఫోన్ 9490617317 సైబరాబాద్ పోలీస్ అధికారిక వెబ్‌సైట్ www.cyberabadpolice.gov.in లో అందుబాటులో ఉన్నాయి.

# పిడుగులు పడి ఎనిమిది జీవాలు మృతి

## త్రుటిలో తప్పించుకున్న కాపరులు



**ఏ ఎస్ పేట మే 16 (వార్తాప్రభ)** మండలంలోని చౌట భీమవరం పొలాల్లో పిడుగులు పడి 8 జీవాలు మృతి చెందాయని జీవాలయజమానులు తెలిపారు .గురువారం మండలంలోని పలు ప్రాంతాల్లో ఉరుములతో కూడిన భారీ వర్షం కురిసింది. రాజవోలు, గుడిపాడు, చౌట భీమవరం, దుబగుంట తదితర గ్రామాల్లో భారీ వర్షాలతో పాటు పిడుగులు పడ్డాయి. పొలాల్లోకి వెళ్లిన జీవాలు మేతమేస్తుండగా అకస్మాత్తుగా అకాల వర్షం మొదలైంది. దాంతో జీవాలు ఆ ప్రాంతంలోని పెద్ద మర్రి చెట్టు కిందకు వెళ్లాయి. జీవాల కాపరులు మాత్రం సమీపంలోని వేపచెట్టు కిందకు వెళ్లారు. భారీగా మెరుపులు ఉరుములు భయాందోళనలు కలిగించాయి. ఈ సందర్భంగా మర్రి చెట్టు పై పిడుగు పడటంతో అక్కడున్న జీవాలు కొన్ని పారిపోగా కొన్ని అక్కడికక్కడే పడి మృతి చెందాయని వాటి యజమానులు వాపోయారు. ఆరు మేకలు రెండు గొర్రెలు పిడుగుపాటుకు మృతి చెందాయని తెలిపారు. గ్రామానికి చెందిన దుర్గంపాటి కిష్టయ్య కు చెందిన మూడు గొర్రెలు, చిన్నయ్యకు చెందిన రెండు గొర్రెలు ,మేకల హాజరత్ అయ్యా కు చెందిన రెండు మేకలు, కోలమూరి హజరత్ అయ్యా కు చెందిన ఒక గొర్రె ఈ పిడుగుపాటుకు మృతి చెందాయని గ్రామ సర్పంచ్ లక్ష్మీనరసయ్య తెలిపారు. జీవాలతోపాటు ఆ చెట్టు కిందకే కాపర్లు కూడా వెళ్ళి ఉంటే పెద్ద ప్రమాదం జరిగి ఉండేదని తెలిపారు. ఈ ప్రమాదంలో సుమారు లక్ష రూపాయలకు పైగా నష్టం వాటిల్లిందని వాపోయారు .ప్రభుత్వం నష్టపోయిన బడుగు బలహీన వర్గాలకు చెందిన రైతులకు నష్టపరిహారం కట్టించాలని సర్పంచ్ లక్ష్మీనరసయ్య గ్రామ నాయకులు, బాధితులు కోరారు.

# రైతన్నకు "బోనస్"పై లిటిగేషన్!!

- కాంగ్రెస్ ప్రభుత్వంపై కన్నెర్ర చేసిన గులాబీలు
- దొడ్డు వడ్లు పండించిన రైతుల పరిస్థితి ఏమిటి??
- కెసిఆర్ పిలుపుమేరకు రైతుల కోసం కొట్లాడుతాం
- కోరుకంటి చందర్, రామగుండం మాజీ ఎమ్మెల్యే



**పెద్దపల్లి/ గోదావరిఖని: మే 16 (వార్తాప్రభ ప్రతినిధి)**రైతన్నకు "బోనస్"పై లిటిగేషన్ కాంగ్రెస్ ప్రభుత్వ మోసపూరిత చర్యలకు తార్కానమని తీవ్ర స్థాయిలో మండిపడ్డారు రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్. ఈ మేరకు గురువారం మాజీ ముఖ్యమంత్రి




కేసీఆర్ పిలుపు మేరకు గోదావరిఖని మున్సిపల్ కార్యాలయం, అంబేద్కర్ జంక్షన్ వద్ద రాస్తారోకో నిర్వహించారు గులాబీ శ్రేణులు. ఈ సందర్భంగా చందర్ మాట్లాడుతూ.... ఎన్నికల ముందు ప్రతి క్వింటాల్ వరికి 500 రూపాయల బోనస్ ఇస్తామని ప్రకటించిన కాంగ్రెస్ తీరా అధికారంలోనికి వచ్చిన తర్వాత కేవలం సన్న వడ్లకు మాత్రమే 500 బోనస్ ఇస్తామని ప్రకటన చేయడం మోసపూరిత చర్య అని ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పార్టీ కాంగ్రెస్ ప్రభుత్వం మోసపూరిత చర్యలను తీవ్ర స్థాయిలో ఎండగడుతూ రైతు పక్షాన నిలుస్తుంది అని అన్నారు. సన్న వడ్లు దొడ్డు వడ్లు అని తేడా లేకుండా అందరికీ 500 రూపాయల బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.

# నకిలీ విత్తనాలు విక్రయించిన శ్రీ లక్ష్మి సీడ్స్ వారిపై చర్యలు తీసుకోవాలి

- బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్



**భద్రాద్రి కొత్తగూడెం మే 16, (వార్తా ప్రభ ప్రతినిధి)** రైతులకు నకిలీ విత్తనాలు విక్రయించిన శ్రీ లక్ష్మి ప్రసన్న ఫెర్టిలైజర్,సీడ్స్ వారిపై కఠిన చర్యలు తీసుకొని వారి లైసెన్స్ ను రద్దు చేసి,అమాయక రైతులను మోసం చేసిన వారిపై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటి కేసు నమోదు చేయాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అడ్వకేట్ యెర్రా కామేష్ గురువారం రైతులతో కలిసి జిల్లా వ్యవసాయ అధికారి బాబూరావుకు వినతిపత్రం అందజేశారు.ఈసందర్భంగా కామేష్ మాట్లాడుతూ పాల్వంచ మండల పరిధిలోని కోడిపుంజులవాగు గ్రామానికి చెందిన సుమారు నలభై మంది రైతులకు పాల్వంచ పట్టణానికి చెందిన శ్రీ లక్ష్మి ప్రసన్న ఫెర్టిలైజర్,సీడ్స్ యజమాని వద్ద రబీ సాగుకు డిసెంబర్ నెలలో విత్తనాలు కొనుగులు చేశారని షాప్ యజమాని 40 బస్తాలకు పైగా వరి పండుతాయని చెప్పి విక్రయించడని పంట చేతికి వచ్చేసరికి 15 బస్తాలు కూడా చేతికి రాలేదని విషయాన్ని యజమాని దృష్టికి రైతులు తీసుకొని వెళ్ళగా సర్వే చేయించి పంట నష్టం అంచనా వేయించి నష్టపరిహారం అందజేస్తామని మాయమాటలు చెప్పి నెలలు గడుస్తున్న నేటికీ నష్టపరిహారం అందజేయాలేదని తక్షణమే జిల్లా అధికారులు స్పందించి అమాయక గిరిజన రైతులను మోసం చేసిన అట్టి వారిపై కఠిన చర్యలు తీసుకొని,రైతులను ఆదుకోవాలని కోరారు.తేజావత్ సాద్,తేజావాత్ మంగా,అజ్మీరా కృష్ణ,భూక్యాబాలు,అంగోత్ మోతీలాల్,మంగ్యా తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అడ్మిషన్లు ప్రారంభం

- కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి రాములు




**తొర్రూర్ మే 16(వార్తా ప్రభ)** స్థానిక పట్టణ కేంద్రంలోని ప్రభుత్వడిగ్రీ కళాశాలలో 2024 -25 విద్యా సంవత్సరానికి దోస్తు విధానంలో అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని తొర్రూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి రాములు తెలిపారు . గురువారం కళాశాలలో జరిగిన సమావేశంలో వివరాలను ఆయన వెల్లడించారు. కళాశాలలో బిఎస్సి డైరీ, బిఎస్సి సెరికల్చర్, జనరల్ , కంప్యూటర్, బీకాం కంప్యూటర్, బీఎస్సీ ఫిజికల్ సైన్స్ లో అడ్మిషన్లు జరుగుతున్నాయన్నారు. అనుభవజ్ఞులైన అధ్యాపకులచే విద్య బోధన, ఎన్ఎస్ఎస్ సేవా విభాగం, పోటీ పరీక్షలు ఉద్యోగార్దులకు ప్రత్యేక శిక్షణ, అధునాతన కంప్యూటర్ ల్యాబ్ మరియు లైబ్రరీ సౌకర్యం తోపాటు ఉపకార వేతనాలు అందించడం జరుగుతుందన్నారు. కళాశాలలో ఉచితంగా దోస్తు ఆన్లైన్ నమోదు చేయడం జరుగుతుందన్నారు. అడ్మిషన్ కొరకు విద్యార్థులు... పదవ తరగతి , ఇంటర్మీడియట్ మెమో, కులము ఆదాయ ధ్రువీకరణ పత్రం, ఆధార్ కార్డు రెండు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు, ఆధార్ కార్డుకు అనుసంధానమైన ఫోన్ నెంబర్, ఇంటర్మీడియట్ వరకు బోనఫైడ్ సర్టిఫికెట్లు తమ వెంట తెచ్చుకోవాలని అన్నారు. ఈ విషయాన్ని విద్యార్థులు గమనించి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అడ్మిషన్ పొందాలన్నారు. పూర్తి వివరాలకు కళాశాల దోస్తు సమన్వయకర్త డి సునీత 99897 49066 ను సంప్రదించాలన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగ పరుచుకోవాలని ప్రిన్సిపాల్ సూచించారు.

# వరిధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలి

## -జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్



**మహబూబాబాద్, మే,16 (వార్తా ప్రభ)**జిల్లాలో వరి ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అధికారులను ఆదేశించారు.గురువారం కలెక్టర్ కార్యాలయంలో ధాన్యం కొనుగోలు పై అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ లెనిన్ వత్సల్ టొప్పో ,అదనపు కలెక్టర్ రెవెన్యూ డేవిడ్ తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 2023-24 రబీ సీజన్లో జిల్లాలో మొత్తం కొనుగోలు కేంద్రాలు 192 ఉండగా అందులో ధాన్యం సేకరణ 102 కొనుగోలుకేంద్రంల ద్వారా 4909 మంది రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని అన్నారు.ఇప్పటి వరకు 24,658 మెట్రిక్ టన్నులు సేకరించడం జరిగిందని,దాని విలువ 54.27 కోట్లు ఉంటుందని అన్నారు.తూకం వేసిన ధాన్యాన్ని సంబంధిత మిల్లర్లకు రవాణా చేసేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా ధాన్యాన్ని వర్షాలకు తడవకుండా ఉండేందుకు టార్పాలిన్లను ఉపయోగించాలని అన్నారు.ధాన్యం సేకరణకు తగినన్ని లారీలను ఏర్పాటు చేసి ధాన్యాన్ని సేకరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఖరీఫ్ 2023-24 సంబంధించిన ధాన్యం మిల్లుల ద్వారా మరాడించి బియ్యం త్వరితగతిన పూర్తిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ ఆర్డిఓ అలివేలు, తొర్రూర్ ఆర్డిఓ నరసింహారావు, డిఎం సివిల్స్ కృష్ణవేణి, డి సి ఓ వెంకటేశ్వర్లు,డి ఎస్ ఓ రాజేందర్, డీఈఓ అభిమానులు మెక్మా విజయ ఐకెపి నళిని లు మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ముగ్గురు వ్యక్తుల పై గొడ్డళ్ళతో దాడి



**దంతాలపల్లి మే16 (వార్తా ప్రభ)** మండలంలోని కుమ్మరికుంట్ల గ్రామంలో ముగ్గురి వ్యక్తులపై గొడ్డలితో దాడి చేసిన ఘటన చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి కుమ్మరికుంట్ల గ్రామానికి చెందిన కారుపోతుల వెంకటమ్మా, భర్త క్రిష్ణయ్య, కొడుకు నర్సయ్యలు లకు సంబంధించిన భూమిలో వంటకర్రలు తీసుకొనుచుం డగా,అదే గ్రామానికి చెందిన కారుపోతుల సోమయ్య,ఐత కొండలయ్య,కారుపోతుల భద్రమ్మ,వెుర బిక్షం,నందారపు సునీత తన మామ,నందారపు వెంకన్న,నందారపు రవి అటోలో వచ్చి మూకుమ్మడిగా గొడ్డలితో దాడి చేసి గాయపరిచి హత్య చెయ్యడానికి ప్రయత్నం చెయ్యగా రక్తపు మడుగులో ఉన్న వెంకటమ్మా ను చూసి నిందితులు పారిపోయారు ఇట్టి విషయం ను దంతాలపల్లి పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చెయ్యగా చికిత్సానిమిత్తం హాస్పత్రికి తరలించారు దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని బాధిత కుటుంబం కోరారు.

# యోగ లో ప్రపంచ రికార్డు సాధించిన భగేష్

- ఘనంగా సన్మానించిన మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి



**కుత్బుల్లాపూర్ మే 16 (వార్తాప్రభ)** : యోగ లో ప్రపంచ రికార్డు సాధించిన సూరారం కాలనీ కి చెందిన విద్యార్థి భగేష్, ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ రికార్డు లో వరల్డ్ రికార్డు అఫ్ ఎక్సలెన్సీ సర్టిఫికెట్ ను అందుకున్న సందర్భంగా గురువారం మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సురేష్ రెడ్డి వారిని ఘనంగా సన్మానించారు. యోగ ఆసనం లో తాను అత్యధిక సమయం రెండు నిముషాల యాభై సెకండ్లు చేసినందుకు గాను ఈ సర్టిఫికెట్ ను అందుకున్నారు.

# శ్రీ అక్షయ సెలక్షన్స్ క్లాత్ స్టోర్ ప్రారంభోత్సవం



**కుత్బుల్లాపూర్ మే 16 (వార్తాప్రభ)** : గాజులరామారం, బాలాజీ లే ఔట్ లో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ అక్షయ సెలెక్షన్స్ క్లాత్ స్టోర్ ప్రారంభోత్సవానికి గురువారం మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ హాజరై రిబ్బన్ కట్ చేసి స్టోర్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేశారు. అందుబాటు ధరల్లో నాణ్యమైన దుస్తులను ప్రజలకు అందించి, వ్యాపారంలో ముందుకు సాగాలని నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ లక్ష్మారెడ్డి, కాంగ్రెస్ యువ నాయకులు చిలుక శ్రీనివాస్, నిర్వాహకులు సుజాత, శివ తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక పాఠశాల సిబ్బందికి ప్రతీ నెల వేతనాన్ని అందించిన శ్రీరంగం ఫౌండేషన్.




**కూకట్ పల్లి, మే 16 (వార్తాప్రభ):**కూకట్ పల్లి నియోజకవర్గం కేపీహెచ్ బి కాలనీలోని భువన విజయం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మీనా రాజ కుమారి గతంలో ఇద్దరు ఉపాధ్యాయులకు మరియు పాఠశాలలోని తరగతి గదులు శుభ్రం చేసే వ్యక్తికి వేతనాన్ని ఇవ్వమని శ్రీరంగం ఫౌండేషన్ చైర్మన్ డా. సత్యం శ్రీరంగం ని కోరగా అందుకు శ్రీరంగం ఫౌండేషన్ ఆధ్వర్యంలో 2023 -2024 విద్యా సంవత్సరం మొత్తం ప్రతి నెల వేతనాన్ని ఇస్తామని మాట ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం మే నెల వేతనాన్ని కూడా శ్రీరంగం ఫౌండేషన్ కో చైర్మన్ ఇందుమతి శ్రీరంగం చేతులమీదుగా వారి కార్యాలయంలో అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీరంగం ఫౌండేషన్ సభ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# టిడిపి నాయకులు ఆంద్రాజు కృష్ణమూర్తి కి పలువురు నివాళి



**కలిదిండి మే 16 (వార్తా ప్రభ)** మట్టగుంట గ్రామ మాజీ సర్పంచ్ మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు అంద్రాజు కృష్ణమూర్తి గుండెపోటుతో చికిత్స పొందుతూ మృతి చెందారు. ఆయనకు భార్య ముగ్గురు కుమారులు కలరు, కృష్ణమూర్తి నాలుగు దశాబ్దా లుగా రాజకీయాల్లో చెరగని ముద్ర వేస్తూ మూడు పర్యాయాలు సర్పంచ్ గా, ఒకసారి పిఎసిఎస్ అధ్యక్షులుగా తెలుగుదేశం పార్టీలో సీనియర్ నాయకులుగా ప్రజలకు పార్టీకి అనేక సేవలందించారు. ప్రత్యేకించి మట్టగుంట గ్రామపంచాయతీ అభివృద్ధిలో ఆయన పాత్ర చెరగని ముద్రగా ఉంటుందని ఆయన మృతి తెలుగుదేశం పార్టీకి తీరని లోటు అని తెలిపారు. కృష్ణమూర్తి మృతదేహాన్ని టిడిపి రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి అంద్రాజు శ్రీనివాసరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ కొల్లాటి సత్యనారాయణ, మాజీ జెడ్పిటిసి ఒడుగు తులసిరావు, నాయకులు నాగిడి వీరబ్రహ్మం సంగాని గంగాధరరావు, పామర్తి సత్యనారాయణ,మంతెన సుబ్బరాజు, దున్నా భోగేశ్వరరావు, సంగాని రామకృష్ణ, వేగిరెడ్డి సత్యనారాయణ,తిరుమని పాండురంగారావు, చుట్టుపక్కల గ్రామాల ప్రజలు కృష్ణమూర్తి మృతదేహాన్ని సందర్శించి ఆయన కుటుంబ సభ్యులను ఓదార్చారు.

# ఎడిటోరియల్

## ఏపీ ఎన్నికల ఫలితాలపై కాయ్ రాజా కాయ్.. ఆప్షన్స్ ఇవే!?

ఏపీలో సార్వత్రిక ఎన్నికల పోలింగ్ ముగిసింది. ఫలితాల కోసం జూన్ 4 వరకూ వేచి చూడాల్సిన పరిస్థితి. ఈ గ్యాప్ లో పందెం రాయుళ్ల సందడి మొదలైంది. ఐపీఎల్ నుంచి కోడిపందాల వరకూ కాదేదీ బెట్టింగ్ కి అనర్హం అన్నట్లుగానే పోలింగ్ ముగిసిన అనంతరం బెట్టింగ్ బ్యాచ్ మొదలుపెట్టేసిందని తెలుస్తుంది. ఈ బెట్టింగ్ పదివేల నుంచి మొదలై కోట్ల వరకూ నడుస్తుందన్ని అంటున్నారు. అవును... ఏపీలో ఎన్నికల పోలింగ్ ముగిసిన అనంతరం బెట్టింగ్స్ మొదలైపోయాయి. ప్రధానంగా పిఠాపురం, మంగళగిరి, కుప్పం, ఉండి, పులివెందుల, గుడివాడ, కడప ఎంపీ స్థానాలపై పెద్ద మొత్తంలో బెట్టింగ్ పెట్టినట్లు తెలుస్తోంది. ఈ విషయంలో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చే పార్టీపై బెట్టింగ్ బేసిక్ ఆప్షన్స్ గా నడుస్తుండగా.. మెజారిటీపైనా బెట్టింగ్స్ జోరుగా నడుస్తున్నాయని అంటున్నారు. ఇందులో భాగంగా మంగళగిరిలో గెలిచేదెవరు? కడప ఎంపీ స్థానం దక్కించుకునేదెవరు? భీమిలిలో పరిస్థితి ఏంటి? ఉండిలో ట్రిపుల్ ఆర్ గట్టెక్కుతారా? పిఠాపురంలో పవన్ గెలుస్తారా? పులివెందులలో జగన్ మెజారిటీ? కుప్పంలో చంద్రబాబు పరిస్థితి? కొడాలి నానీ ఈసారి కూడా కొడతారా? ఇలా చాలానే ఆప్షన్స్ ఉన్నాయని అంటున్నారు. ఇవి ప్రధానంగా రాష్ట్ర స్థాయిలో జరిగే బెట్టింగ్స్ కాగా... స్థానికంగా ఏ నియోజకవర్గానికి ఆ నియోజకవర్గంలో జరిగే బెట్టింగుల్లో రకరకాల ఆప్షన్స్ తెరపైకి వస్తున్నాయని తెలుస్తుంది. ఇందులో భాగంగా గెలుపు ఓటములతో పాటు 1000, 2000, 3000 ల మెజారిటీలపైనా బెట్టింగ్ ఆప్షన్స్ ఉన్నాయని చెబుతున్నారు. ఇదే క్రమంలో.. సదరు అభ్యర్థి ఓడిపోతాడు అని బెట్టింగ్ తో పాటు ఎంత మార్జిన్ తో ఓడిపోతాడనేదీ ఇక్కడ మరో ఆప్షన్ గా ఉందని చెబుతున్నారు. ఈ విషయంలో కొత్త ప్రభుత్వం ఏర్పాటు చేసే పార్టీపై మాత్రం 1:5 చొప్పున అంటే.. లక్షకు 5 లక్షల రూపాయలు బెట్టింగ్ పెడుతున్నట్లు సమాచారం. కోడిపందేలకు పేరుగాంచిన ఉమ్మడి గోదావరి జిల్లాల్లో బెట్టింగ్ రాయుళ్లు లక్షల్లో కాయ్ రాజా కాయ్ అంటున్నట్లు తెలుస్తోంది. ఈ విషయంలో చోటా నేతలు, కొందరు వ్యాపారులు, ఊర్లో పెద్దమనుషులుగా చలామణీ అయ్యేవారూ మధ్యవర్తులుగా అవతారమెత్తినట్లు చెబుతున్నారు. ఎవరు గెలిచినా తమకు 1 – 5 శాతం కమీషన్ ఇవ్వాలని మాట్లాడుకుంటున్నట్లు చెబుతున్నారు.

## తాడిపత్రి టు హైదరాబాద్.. జేసీ ఫ్యామిలీ తరలింపు..!!

**అనంతపురం మే 16, (వార్తా ప్రభ ప్రతినిధి)** భారీ భద్రత మధ్య తాడిపత్రిలోని జేసీ దివాకర్ రెడ్డి ఫ్యామిలీని పోలీసులు హుటాహుటిన హైదరాబాద్ తరలించారు.



జేసీ దివాకర్ రెడ్డి, ఆయన కుమారుడు జేసీ పవన్ కుమార్ రెడ్డితోపాటు వారి కుటుంబ సభ్యులను పోలీసులు హైదరాబాద్‌కు పంపించారు. జేసీ ప్రభాకర్ రెడ్డి భార్య, సోదరి తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న సంగతి తెలిసిందే

**జేసీ ఫ్యామిలీపై పోలీసుల కక్షసాధింపు..!!** జేసీ దివాకర్ రెడ్డి సహాయకులను ఇంట్లోకి పంపించేందుకు పోలీసులు అంగీకరించలేదు. విషయం తెలుసుకున్న దివాకర్ రెడ్డి తనయుడు జేసీ పవన్ కుమార్ రెడ్డి హైదరాబాద్ నుంచి తాడిపత్రి వచ్చారు. పవన్‌ను కూడా ఇంట్లోకి పంపేందుకు పోలీసులు అంగీకరించలేదు. తన కన్నతల్లి అనారోగ్యంతో ఉంటే ఇంట్లోకి వెళ్లొద్దంటూ అడ్డుకుంటున్న పోలీసులపై పవన్ మండిపడ్డారు. దాంతో పవన్ కుమార్ రెడ్డిని పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. తాడిపత్రిలో ఉండడానికి వీలు లేదని తీవ్ర ఒత్తిడి తీసుకొచ్చారు. ఆ క్రమంలో జేసీ ఫ్యామిలీని భారీ భద్రత మధ్య హైదరాబాద్ తరలించారు

## మొక్కవోని ఆత్మవిశ్వాసం



కలతలెన్ని వచ్చినా
కొండలాగ ఉండాలి
కష్టాలే తెచ్చినా
గుండె ధైర్యముండాలి
సమస్యలే ఎదురైనా
చిరునవ్వులు చిందాలి
వెన్నుపోటు పొడిచినా
వెన్ను చూపక సాగాలి
ఆశలే ఆవిరైనా
అలల రీతి లేవాలి
దరి కానరాక పోయినా
అద్దరికి చేరాలి
ఆపదలు వాటిల్లినా
ఉపాయమే వెదకాలి
పద్మవ్యూహమైనాజి
ఛేదించుకుని రావాలి

**-గద్వాల సోమన్న**
9966414580

## ముందస్తు అడ్మిషన్లు చేస్తున్న పాఠశాలపై చర్యలు తీసుకోండి

**ధర్మవరం మే 16, (వార్తా ప్రభ ప్రతినిధి)** ధర్మవరం మండలం నాగులూరు వద్ద ఓ ఇంగ్లీష్ మీడియం



పాఠశాల యాజమాన్యం ముందస్తు అడ్మిషన్లు చేస్తోందని, వెంటనే ఆ సంస్థపై చర్యలు తీసుకోవాలని ప్రగతిశీల విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మంజుల నరేంద్ర డిమాండ్ చేశారు. గురువారం ఆ పాఠశాలపై చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ అధికారికి వినతిపత్రం సమర్పించారు. బిల్డింగ్ పనులు పూర్తి కాకముందే అడ్మిషన్లు చేయడం నేరమని మంజుల నరేంద్ర అన్నారు.

## సంక్షేమ పథకాలే మహిళలను పోలింగ్ వైపు నడిపించాయి

### –రాష్ట్ర ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు మల్లాది విష్ణు



**విజయవాడ, మే 16, (వార్తా ప్రభ ప్రతినిధి)** సార్వత్రిక ఎన్నికల ఓటింగ్ లో ఈసారి మహిళా చైతన్యం వెల్లివిరిసిందని.. పోలింగ్ ప్రక్రియలో అతివలు ఉత్సాహంగా పాల్గొనడం సంతోషదాయకమని రాష్ట్ర ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు, సెంట్రల్ ఎమ్మెల్యే, వైసీపీ నగర అధ్యక్షులు మల్లాది విష్ణు అన్నారు. సామాజికంగా, ఆర్థికంగా అన్ని రంగాలలో ఆడపడుచులకు తగిన ప్రాధాన్యమిచ్చిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని మరోసారి అధికారంలోకి తెచ్చేందుకు అతివలందరూ ముందుకొచ్చారని చెప్పుకొచ్చారు. ప్రతి నియోజకవర్గంలోనూ పురుషులతో పోలిస్తే.. మహిళా ప్రభంజనం కనిపించడమే ఇందుకు నిదర్శనమన్నారు. ఈవీఎంలు మొరాయించినా, ఎండలు తీవ్రత అధికంగా ఉన్నా, పలుచోట్ల వర్షం కురిసినా.. మహిళలు మాత్రం చెక్కుచెదరకుండా రాత్రి వరకు క్యూలైన్లలో నిలబడి ఓటు హక్కును వినియోగించుకుని పోలింగ్ కేంద్రం నుంచి బయటకు వచ్చారన్నారు. సార్వత్రిక ఎన్నికలలో నిర్ణయాత్మక శక్తిగా మహిళా ఓటింగ్ మారిన తీరు చూస్తే.. సంక్షేమ పథకాలే పోలింగ్ కేంద్రాల వైపు అడుగులు వేయించాయనడంలో ఎటువంటి సందేహం లేదని మల్లాది విష్ణు అన్నారు. రాష్ట్రంలో వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటి నుంచి సంక్షేమ పథకాలన్నింటినీ దాదాపుగా 'మహిళా' కేంద్రంగానే అమలు చేసిందన్నారు. నవరత్నాల పథకాలలో మహిళలకు సంబంధించిన పథకాలే ఎక్కువగా ఉండటంతో.. వారంతా వైసీపీ వైపే మొగ్గు చూపారన్నారు. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడంతోపాటు సమాజంలో వారికి సీఎం జగన్మోహన్ రెడ్డి ఓ గౌరవాన్ని తీసుకొచ్చారని మల్లాది విష్ణు అన్నారు. ఐదేళ్లలో డీబీటీ ద్వారా అక్షరాల రూ.1,89,519 కోట్ల సంక్షేమ లబ్ధిని చేకూర్చగా.. నాన్–డీబీటీ ద్వారా రూ.90,267 కోట్లు మొత్తంగా రూ.2,79,786 కోట్ల మేలు చేకూర్చినట్లు వెల్లడించారు. అలాగే సెంట్రల్ నియోజకవర్గ పరిధిలో రూ. 402.46 కోట్ల సంక్షేమాన్ని అందజేసినట్లు వివరించారు. అలాగే అన్నింటా ఆడపడుచులకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించారన్నారు. కేబినెట్ నుంచి స్థానిక సంస్థల వరకూ పదవుల్లో మహిళలకు పెద్దపీట వేశారని.. కీలకమైన హెూం శాఖతో పాటు శాసనమండలి డిప్యూటీ ఛైర్ పర్సన్ గా ముస్లిం మహిళను ఎంపిక చేశారన్నారు. రాష్ట్రంలో 13 జడ్పీ చైర్ పర్సన్ పదవుల్లో ఏడు.. 26 జడ్పీ వైస్ చైర్ పర్సన్ లలో 15 మహిళలకే దక్కాయన్నారు. 12 మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ పోస్టులు, 24 డిప్యూటీ మేయర్ పదవులు అతివలకే కల్పించడం జరిగిందన్నారు. నామినేటెడ్ పదవుల్లోనూ 51 శాతం పదవులు మహిళలకే ఇచ్చినట్లు మల్లాది విష్ణు చెప్పారు. మొత్తం 1,154 డైరక్టర్ పదవుల్లో 586 పదవులు ఆడపడుచులకే దక్కాయని.. అలాగే దేశంలోనే తొలిసారిగా దిశ బిల్లు తీసుకొచ్చామన్నారు. కనుకనే మహిళా ఓటర్లు ఎక్కువగా పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చి.. ఓటు హక్కును వినియోగించుకున్నట్లు మల్లాది విష్ణు చెప్పారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని కొనసాగించేందుకు స్పష్టంగా తీర్పు ఇవ్వాలనే సంకల్పం అందరిలోనూ కనిపించిందన్నారు. ఆడపడుచుల ఆశీస్సులతో వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా రెండోసారి ప్రమాణ స్వీకారం చేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

## ఈనెల 19న కడపలో పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి సభ



**కడప, మే 16 :వార్తా ప్రభ ప్రతినిధి** దక్షిణ భారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి సభ ఈనెల 19వ తేదీన ఉదయం 10 గంటలకు కడప పాత బస్టాండ్ లో ఉన్న సిపిఎం కార్యాలయంలో నిర్వహిస్తున్నామని ఆ పార్టీ నగర కార్యదర్శి రామమోహన్, నగర కమిటీ సభ్యులు దస్తగిరిరెడ్డి, రాజేంద్రప్రసాద్ తెలియజేశారు. గురువారం నాడు కడప నగరంలోని పాత బస్టాండ్ లో ఉన్న సిపిఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. 1917 మే 1న జన్మించిన సుందరయ్య తన జీవితాన్ని పేదలకు, కష్టజీవులకు అంకితం చేశారని వారన్నారు. వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట సారథుల్లో సుందరయ్య ఒకరిని వారు పేర్కొన్నారు. దక్షిణ భారత కమ్యూనిస్టు ఉద్యమాన్ని నిర్మించడంలో కీలకపాత్ర పోషించారన్నారు. చిన్న వయసులోనే కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాడారని వారన్నారు. క్రమశిక్షణ, త్యాగనిరతి, అధ్యయనం, ఆచరణ, నిర్మాణ దక్షత ఆయన సొంతమన్నారు. నేటి పరిస్థితుల్లో సుందరయ్య స్ఫూర్తిని ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. ఈ సభకు పార్టీ నాయకులు, కార్యకర్తలు, సభ్యులు తప్పకుండా హాజరై జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## పుణ్యక్షేత్రంలో ఇలాంటి ఘటనలు దురదృష్టకరం

- తృటిలో ప్రాణాపాయం నుంచి తప్పించుకున్న పులివర్తి నాని
- స్ట్రాంగ్ రూముల వద్ద ఈవీఎంల భద్రత పోలీసులదే
- పిఠాపురంలో పవన్ 55వేల మెజార్టీ గ్యారంటీ




**తిరుపతి : మే 16, (వార్తా ప్రభ ప్రతినిధి)** కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వేంకటేశ్వర స్వామి కొలువైన ప్రాంతంలో హింసాత్మక ఘటనలు దురదృష్టకరమని ఎంపీ రఘురామ కృష్ణంరాజు అన్నారు. వైసీపీ మూకల దాడిలో గాయపడిన చంద్రగిరి టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నానిని గురువారం ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ పులివర్తి నానిపై దాడి అత్యంత హేయమైన నీచమైన చర్యగా అభివర్ణించారు. సమ్మెటతో దాడి చేయడంతో ఆయన భుజానికి గాయమైంది. తృటిలో ప్రాణాపాయం నుంచి తప్పించుకున్నారని పేర్కొన్నారు. ఈవీఎం లు ఉన్న ప్రాంతానికి మారణాయుధాలతో రాగలిగారంటే రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ ఉందా లేదా అనిపిస్తోందన్నారు. ఈ చర్య ద్వారా వైసిపి ఓటమి పరోక్షంగా అంగీకరించినట్లు ప్రజలు భావిస్తున్నారు. ఈ ఘటనపై చీఫ్ సెక్రటరీ, డిజీపిలను ఎన్నికల కమిషన్ పిలిచి వివరణ కోరింది. ఐప్యాక్ టీమ్ కు ఇన్ని సీట్లు గెలవబోతున్నామని వాళ్లు చెప్పాల్సింది.. జగనే వారికి చెపుతున్నారని ఎద్దేవా చేశారు. టీడీపీకి 125 నుంచి 150 స్థానాల్లో గెలవబోతుంది.. సీఎం 150కి పైగా వస్తాయని ఆయనకు ఆయనే ప్రకటించుకుంటున్నారన్నారు. ఈవీఎంలను ధ్వంసం చేస్తారని అనుమానంతో ఈవీఎంల దగ్గర భద్రత పెంచాలని ఎలక్షన్ కమిషన్ కు లేఖ ద్వారా తెలియజేశామన్నారు. ఈవీఎంలను ధ్వసం చేసి రీ పోలింగ్ కు వెళ్లే ఆలోచనలో ఈ ఉన్మాదులు ఉన్నారన్నారు. అయితే ఎలక్షన్ కమిషన్ ఈ ఘటనలను చాలా సీరియస్ గా తీసుకుంటుందని చెప్పారు. కౌంటింగ్ జరిగే వరకు ఖచ్చితంగా టిడిపి నేతలపై దాడి జరిగే ప్రమాదముందన్నారు. అంతవరకు టిడిపి నేతలు అప్రమత్తంగా ఉండాలని, ప్రతిదాడులు అవసరం లేదని హితవు పలికారు. జూన్ 4 తరువాత వైసిపి నేతల్లోనే అంతర్ యుద్ధం మొదలవుతుందన్నారు. వైసిపి ఓడిపోయిన తరువాత ఆ పార్టీ నేతలు కొట్టుకోవడం ఖాయమని చెప్పారు. ఎపిలో జరుగుతున్న పరిణామాలను చూస్తే ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని మార్చే అవకాశం ఉందన్నారు. కడపలో షర్మిళ గెలిచే అవకాశం ఎక్కువగా ఉంది. స్ట్రాంగ్ రూంల వద్ద ఈవిఎంలను భద్రంగా కాపాడాల్సిన బాధ్యత పోలీసులదేనని తేల్చి చెప్పారు. ఉండిలో గెలుపు నాదే అని స్పష్టం చేశారు. పిఠాపురంలో పవన్ కళ్యాణ్ కు 55వేల మెజారిటీ వస్తుందని జోస్యం చెప్పారు. వైసిపి హయాంలో ఏకపక్షంగా వ్యవహరించిన పోలీసులపై చర్యలు తప్పవని హెచ్చరించారు.

## ముత్యాలంపాడు సాయి నాథునికి మామిడి పండ్లు రసంతో అభిషేకం

- సాయి నాథుని దర్శనానికి పోటెత్తిన సాయి బాబా భక్తులు





**విజయవాడ పశ్చిమ మే 16 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ ముత్యాలంపాడు షిర్డి సాయిబాబా మందిరం లో సాయి నాథునికి, శ్రీ మరకత పోలిన శ్రీ భవానీ శంకర స్వామి వారికి వైశాఖ మాసం సందర్భముగా మామిడి పండ్లు రసముతో అభిషేకం జరిగినది. ఈ కార్యక్రమంలో మందిర గౌరవా ధ్యక్షులు డాక్టర్ శ్రీ పూనూరి గౌతమ్ రెడ్డి ,మందిర జాయింట్ కార్యదర్శి. శ్రీ విష్ణు వర్ధన్ ఇతర సబ్యులు పాల్గొన్నారు. ఐతే గురువారం సందర్భంగా శ్రీ సాయి నాథుని దర్శనం కోసం భక్తులు పోటెత్తారు. అందరకు మామిడిపండ్లు రసం అందజేసినారు.

## సమ్మర్ లో ఇంగ్లీష్ క్లాసులతో అవగాహన రాహిత్యంతో విద్యార్థులు సర్పంచ్ బుజ్జి బ్రదర్స్



**కనిగిరి మే 16 వార్తా ప్రభ ప్రతినిధి** కనిగిరి నియోజకవర్గం సిఎస్ పురం మండలం కోవిలంపాడు గ్రామ పంచాయతీ లో గౌరవ సర్పంచ్ బుజ్జి బ్రదర్స్ సహకారం తో స్కూల్ లో వేర్పాటు చేసిన సమ్మర్ ఇంగ్లీష్ క్లాసులు ప్రారంభించారు . ముఖ్య అతిథులుగా గ్రామ పెద్దలు పాలపర్తి నారాయణరావు, అమడసాని కేశవరెడ్డి,గోను రాజశేఖర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ మునగల నారాయణ రెడ్డి ,ఏలిక నాగేశ్వర రావు యాదవ్ ,కూరాకుల అంకయ్య యాదవ్ మరియు గ్రామ నాయకులు చందులూరి కాశయ్య డోలా తిరుపతయ్య షేక్ అబ్దుల్ ,షేక్ గఫూర్ పాల్గొన్న కార్య క్రమం లో స్కూల్ హెడ్ మాస్టర్ శివ ప్రసాద్ , మాస్టర్ యాసయ్య పాల్గొన్నారు. గత మూడు సంవత్సరాలుగా ఏర్పాటు చేస్తున్నటువంటి స్పోకెన్ ఇంగ్లీష్ మీడియం కార్యక్రమం ఏర్పాటు చేశారు. గ్రామంలో పిల్లలందరూ చక్కగా ఇంగ్లీష్ మాట్లాడే విధంగా ఎదగాలని సర్పంచ్ గా నా కోరిక మీకు మంచిగా చక్కగా ఇంగ్లీష్ నేర్పించి మీ బంగారు భవిష్యత్తుకు పునాది కావాలని గౌరవ సర్పంచ్ గా నా బాధ్యతగా భావిస్తున్నాను అని బుజ్జి బ్రదర్స్ ఆశాభావం వ్యక్తం చేశారు. గడిచిన మూడు సంవత్సరాలుగా నాకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తున్న నా గ్రామపంచాయతీ ప్రజలు పెద్దలందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తూ,మీ సేవకుడిగా ఉంటూ, మీ ఆదరాభిమానాలే నాకు కొండంత శ్రీరామరక్ష అని సర్పంచ్ బుజ్జి బ్రదర్స్ పేర్కొన్నారు.

## రుయా ఆసుపత్రి లో చనిపోయిన తర్వాత నేత్రలు దానం



**తిరుపతి:మే 16, (వార్తా ప్రభ ప్రతినిధి)** ఎస్వీ వైద్య కళాశాల, రుయా ఆసుపత్రి లో సి.వి.వెంకటరమణ గుండెపోటుతో చికిత్స పొందుతూ మరణించారు, చనిపోయిన సి.వి.వెంకటరమణ (64) కుమారుడు యశ్వంత్ కుమార్ తన తండ్రి నేత్రాలను దానం చేయడానికి ముందుకు రావడం జరిగినది. రుయా కంటి విభాగము విభాగాధిపతి డాక్టర్. చలపతి రెడ్డి అధ్వర్యంలో నేత్రాలను సేకరించి నేత్ర విభాగ, నేత్ర నిధి బ్యాంకులో డిపాజిట్ చేయడం జరిగినది. నేత్రదానం చేయడానికి ముందుకు వచ్చిన కుటుంబ సభ్యులు, చనిపోయిన వ్యక్తి కుమారుడు యశ్వంత్ కుమార్ సమ్మతితో ఆయన నేత్ర లు తీసుకోవడం జరిగినది. వెంటనే నేత్ర విభాగ టెక్నీషియన్ ఎస్ .రమేష్, నేత్రాలను సేకరించి, నేత్ర బ్యాంకులో భద్రపరచడం జరిగినది. తన తదనంతరం అవయవ దానాలకు, నేత్ర దానాలకు , ముందుకు రావడం జరుగుతున్నది,కుటుంబ సభ్యుల ప్రోత్సాహంతో నేత్రాలను సేకరించడం జరుగుతున్నది, అని నేత్ర విభాగాధిపతి డాక్టర్ చలపతి రెడ్డి తెలిపారు. రుయా ఆసుపత్రి అదనపు వైద్య విద్య సంచాలకులు మరియు సూపరిటెండెంట్ డాక్టర్ జి రవి ప్రభు , మాట్లాడుతూ వారి కుటుంబ సభ్యులు ప్రభుత్వ వైద్యశాలలకు నేత్రాలు, అవయవాలు దానం చేయడం వలన పేద రోగులకు, ప్రాణాపాయ స్థితిలో ఉన్న రోగులకు ఈ అవయవాలను వారికి ఉచితముగా అమర్చడానికి ఇలాంటి అవయవ దానాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్.వి ప్రసాద్ ఐ బ్యాంక్ టెక్నీషియన్ ఎస్ .రమేష్, మరియు ఎస్ వి వైద్య కళాశాల పి.ఆర్.ఓ.వీర కిరణ్ పాల్గొన్నారు.



# కిక్ బాక్సింగ్ సమ్మర్ కోచింగ్ ప్రారంభం

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మే 16, (వార్తా ప్రభ ప్రతినిధి)** చుంచుపల్లి హై స్కూల్ లో మే ఫస్ట్ నుండి జూన్ ఫస్ట్ వరకు బాక్సింగ్ సమ్మర్ క్యాంప్ నిర్వహిస్తున్నట్టు భద్రాద్రి కొత్తగూడెం డిస్ట్రిక్ట్ బాక్సింగ్ సెక్రటరీ మట్టపర్తి రమేష్ తెలియజేశారు. గురువారం నాడు డివైఎస్ఓ పరంధామ రెడ్డి కోచింగ్ క్యాంపులో పిల్లలకు మెటీరియల్ అందజేశారు అనంతరం భద్రాద్రి కొత్తగూడెం డిస్ట్రిక్ట్ బాక్సింగ్ సెక్రటరీ మట్టపర్తి రమేష్ క్రీడాకారులని అభినందించారు ఈ కార్యక్రమంలో కోచ్ మట్టపర్తి మానస, శ్రీను, సత్యబాబు పాల్గొన్నారు

# పెళ్లి కానుకలపై హైకోర్టు సంచలన వ్యాఖ్యలు!



**అలహాబాద్** పెళ్లిలో స్వీకరించే కానుకులకు సంబంధించి అలహాబాద్ హైకోర్టు సంచలన వ్యాఖ్యలు చేసింది. ఇందులో భాగంగా... వరకట్న నిషేధ చట్టం, 1961లోని సెక్షన్ 3(2) ప్రకారం వివాహ సమయంలో వధువు లేదా వరుడు స్వీకరించిన బహుమతులకు సంబంధించి జాబితాను నిర్వహించడం చాలా ముఖ్యం అని పేర్కొంది. తద్వారా వరకట్న ఆరోపణలు ఉండవని అభిప్రాయపడింది!అవును... అలహాబాద్ హైకోర్టు తాజాగా ఇచ్చిన తీర్పులో... వరకట్న నిషేధ చట్టం, 1961 నుండి ఉత్పన్నమయ్యే అనేక వ్యాజ్యాలు కోర్టులో వస్తున్నాయని.. తద్వారా వివాహ సమయంలో వధువు లేదా వరుడు అందుకున్న బహుమతుల జాబితాను నిర్వహించడం చాలా ముఖ్యం అని పేర్కొంది. ఫలితంగా వరకట్న తప్పుడు కేసులను నిరోధించేందుకు ఇది సహకరిస్తుందని వెల్లడించింది.న్యాయమూర్తి విక్రమ్ డి. చౌహాన్ తో కూడిన ధర్మాసనం... చట్టంలోని పైన పేర్కొన్న నిబంధన ప్రకారం, కట్నం డిమాండ్ లేకుండా వివాహ సమయంలో ఇచ్చే బహుమతులను జాబితాలో నమోదు చేయవలసి ఉంటుందని.. ఆ జాబితాను తప్పనిసరిగా నమోదు చేస్తూ దానిపై వధువు, వరుడు ఇద్దరూ సంతకం చేయాలని సూచించింది!కాగా... చట్ట ప్రకారం వరకట్నం ఇవ్వడం లేదా తీసుకున్నా 5 సంవత్సరాల కంటే తక్కువ కాకుండా జైలు శిక్ష, రూ. 15000 కంటే తక్కువ జరిమానా లేదా కట్నం విలువకు సమానమైన మొత్తం, ఏది ఎక్కువైతే అది జరిమానాలను అందిస్తుంది. ఇదే సమయంలో... అదే చట్టంలోని సెక్షన్ 3 (2) ప్రకారం, వధువు వివాహ సమయంలో వరుడి తరపునుంచి ఎటువంటి డిమాండ్ లేకుండా కట్నం తీసుకుంటే పెనాల్టీ వర్తించదు!

# త్వరలో టీపీసీసీకి కొత్త చీఫ్!... లీగ్ దశలోని లిస్ట్ ఇదే!?



**హైదరాబాద్ మే 16, (వార్తా ప్రభ ప్రతినిధి)** ప్రస్తుతం దేశవ్యాప్తంగా లోక్ సభ ఎన్నికల సందడి నెలకొన్న సంగతి తెలిసిందే. ఇందులో ప్రధానంగా రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ ఎన్నికలు ముగిసాయి. జూన్ 4న విడుదలయ్యే ఫలితాల కోసం రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలూ తీవ్ర ఉత్కంఠతో ఎదురుచూస్తున్నారు. ఆ సంగతి అలా ఉంటే... తెలంగాణలో లోక్ సభ ఎన్నికల ఫలితాలపై మూడు పార్టీలూ ధీమాగానే ఉన్న సంగతి తెలిసిందే.అటు బీఆరెస్, ఇటు బీజేపీలు తమకు మెజారిటీ స్థానాలు వస్తాయని చెబుతున్నారు. ఇదే సమయంలో అసెంబ్లీ ఎన్నికల్లో మాదిరిగానే లోక్ సభ ఎన్నికల్లోనూ సత్తాచాటబోతున్నామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ధీమాగా చెబుతున్నారు. ఇదే క్రమంలో... ఇక ఎన్నికలు, రాజకీయాలూ ముగిసాయని.. ఇక దృష్టంతా పాలనపైనే అని ప్రకటించారు.అయితే... లోక్ సభ ఎన్నికల ఫలితాల అనంతరం టీపీసీసీ కొత్త అధ్యక్షుడి నియామకం ఉండొచ్చని చెబుతున్నారు. అవును... తెలంగాణ కాంగ్రెస్ పార్టీకి పీసీసీ చీఫ్ గా ప్రస్తుతం రేవంత్ రెడ్డి ఉన్న సంగతి తెలిసిందే. ఇదే సమయంలో ముఖ్యమంత్రి పదవిలోనూ ఆయనే ఉన్నారు. అయితే... లోక్ సభ ఎన్నికల అనంతరం టీపీసీసీ చీఫ్ గా కొత్త వారిని నియమించబోతున్నారని తెలుస్తుంది.దీంతో... తెలంగాణ కాంగ్రెస్ పార్టీ కొత్త అధ్యక్ష పదవి కోసం పోటీ భారీగా ఉందనే చర్చ తెరపైకి వచ్చింది. ఇందులో భాగంగా రేవంత్ రెడ్డితో సీఎం పదవికి సైతం పోటీ పడినట్లు చెప్పే భట్టి విక్రమార్క పేరు ఈ జాబితాలో ప్రథమంగా వినిపిస్తుందని అంటున్నారు. రేవంత్ కి పీసీసీ బాధ్యతలు తప్పించేదే... భట్టికి ఇవ్వడానికనే చర్చా నడుస్తుంది.ఇదే సమయంలో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, జగ్గారెడ్డి, మధు యాష్కీ, సంపత్ కుమార్, షబ్బీర్ అలీ, ముకేష్ కుమార్, అంజన్ కుమార్ మొదలైన నేతలు రేసులో ఉన్నారని అంటున్నారు. ఇదే క్రమంలో సీతక్క పేరు కూడా వినిపిస్తుంది. దీంతో... టీపీసీసీ కొత్త చీఫ్ ఎంపిక విషయంలో ఏఐసీసీ ఏయే విషయాలను పరిగణలోకి తీసుకోబోతొందనేది ఆసక్తిగా మారింది.

# సాయిరామ దేవాలయ హుండీ లెక్కింపు

## స్వామివారి హుండీలో రూ.5,52,470 నగదు

**కోరుట్ల,మే 16, (వార్తా ప్రభ ప్రతినిధి)** సాయిరామ దేవాలయ ఉండి లెక్కింపు గురువారం మధ్యాహ్నం 2 గంటలకు దేవాదాయ శాఖ పర్యవేక్షకులు పి. సత్యనారాయణ, ఆలయ ఈవో కే కాంతారెడ్డి సమక్షంలో దేవాలయ మహా మండపంలో హుండీలను విప్పి లెక్కించగా 5,52,470 రూపాయల నగదు వచ్చినది కంసాని అందుబాటులో లేనందున మిశ్రమ వెండి మిశ్రమ బంగారం మళ్లీ హుండీలోనే వేయడం జరిగింది..

# ఘనంగా సి రంగయ్య జన్మదిన వేడుకలు

- భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అడుగుజాడల్లో నడుస్తా
- నా జీవితం దళిత జాతికే అంకితం
- సమతా సైనిక్ దళ్ రాయలసీమ అధ్యక్షులు సి రంగయ్య



**ఎమ్మిగనూరు మే 16 (వార్త ప్రభ):**పట్టణంలో స్థానిక కుర్ని కళ్యాణ మండపంలో సమతా సైనిక్ దళ్ రాయలసీమ అధ్యక్షులు సి రంగయ్య పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి.కార్యక్రమంలో ముందుగా కేక్ కట్ చేసి,గజమాలతో,శాలవతో సత్కరించారు. అనంతరం వివిధ గ్రామాల నుంచి వచ్చిన వారు రంగయ్యకు అభిమానులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నా జీవితం మాల జాతికే అంకితమని,నా గమనం గమ్యం మాల జాతి ప్రజలు చూపిస్తున్న దారి అని కొనియాడారు.నా ఈ ప్రయాణంలో ఎన్నో ఒడిదిడుగులు ఎదుర్కొన్నానని, నాకు సహకరిస్తూ నాకు అండగా నిలిచిన నా మాల జాతి ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నానని, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అడుగుజాడల్లో నడుస్తానని,నా జీవితం నా జాతికి అంకితం అని తెలిపారు.ఇక్కడికి వచ్చినవారు తిరిగి జాగ్రత్తగా ఇంటికి వెళ్లాలని వారికి సూచించారు.ఈ కార్యక్రమంలో మల్లేష్, రాజోలప్ప, నల్లన్న, బలరాం,గిరి,అభిమానులు, మహిళలు,వివిధ గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రసిద్ది పుణ్యక్షేత్రాన్ని అప్పవర కట్ట దర్శించుకున్న మండల నాయకులతో సమావేశము



**నందవరం మే 16, (వార్తా ప్రభ ప్రతినిధి)**నందవరం మండలం పరిధిలో ని ఇబ్రంపురం గ్రామంలో ప్రసిద్ధిగాంచిన అప్పవర కట్టి పుణ్యక్షేత్రాన్ని దర్శించుకున్న బివి జయనాగేశ్వరరెడ్డి. అనంతరం నందవరం మండల టిడిపి కార్యలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతు గత కొన్ని నెలలుగా తెలుగుదేశం పార్టిని తనను గెలిపించడానికి ఎంతో కృషిచేసిన టిడిపి మండల నాయకులకు కార్యకర్తలకు, జనసేన మరియు బిజెపి నాయకులకు కార్యకర్తలకు హృదయపూర్వక కృత్షతలు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు గురురాజ్ దేశాయ్, క్లస్టర్ ఇంచార్జ్ కాసీంవలి, సత్య రెడ్డి, మాజీ సర్పంచు రామన్న గౌడు, నాగలదిన్నె యువ నాయకులు సలీం, దేశాయ్ యూత్ అధ్యక్షుడు సాదిక్, ఈరన్న గౌడ, డానియల్, ఇబ్రాయిల్, అజయ్, అనిల్, సజీవ, గారకాయల రవి, సత్య, దేశాయ్ యూత్ సభ్యులు, టిడిపి నాయకులు మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఆంధ్రాలో ఎప్పుడూ వినపడే స్లోగన్ ఒక్కటే జై జగనన్న



**విస్సన్నపేట మే 16, (వార్తా ప్రభ ప్రతినిధి)** కులమత రాజకీయాలకతీతంగా ఐదు సంవత్సరాలుగా ఎవరు ఏ రాజకీయ పార్టీకి చెందిన వారైనా సచివాలయ వ్యవస్థ అనుసంధానంగా గ్రామ వాలంటీర్ల సహాయ సహకారాలతో అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందించిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన రెడ్డి మాత్రమే అని వైసిపి స్టేట్( ఎస్ సి) జనరల్ సెక్రటరీ మేడా శ్రీనివాసరావు మీడియా సమావేశంలో చెప్పారు. ఆంధ్రప్రదేశ్ లో ఎప్పుడు వినపడే స్లోగన్ ఒకటేనని అదే జై జగన్ అనే నినాదం సర్వసాధారణంగా వినిపిస్తుందని ఆయన తెలిపారు. రాష్ట్రంలో ఐదు సంవత్సరాలుగా ఎలాంటి అవినీతికి తావు లేకుండా కరోనా కష్టకాలంలో సైతం అన్ని రకాల పథకాలను గడపగడపకు అందించడం జరిగింది అన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ సామాజిక వర్గాలతో పాటు మిగిలిన సామాజిక వర్గాల వారికి కూడా లక్ష నుండి 5 లక్షల వరకు ఆర్థిక చేయూత ప్రభుత్వ పథకాల ద్వారా అందించడం జరిగిందని ఆయన తెలిపారు. మహిళలు తమ పవిత్రమైన ఓటు వేసి తమ అభిమానాన్ని చాటుకున్నారన్నారు. వైసిపి విజయ దుందుభి ప్రధాన కారణం ఆడపడుచులేనన్నారు వైఎస్ జగన్మోహనరెడ్డి మలి విడత నవ్యాంధ్ర మూడవ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకార ఉత్సవ మహోత్సవ కార్యక్రమాలు అఖిలాంధ్ర ప్రజానీకం సమక్షంలో వైజాగ్ నందు జరిపేందుకు తమ ఆశీస్సులు అందించారన్నారు. మాట ఇస్తే మడిమ తిప్పని వ్యక్తి మన జగనన్న అని చెప్పారు. ఎన్నికల ముందు తాయిలాలు అందించే నాయకుడు జగన్మోహన రెడ్డి కాదని యావత్ రాష్ట్ర ప్రజానీకం గుర్తించారన్నారు. ఓటు వేసిన ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

# వైసీపీ ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తిపై అనర్హత వేటు!



**అమరావతి మే 16, (వార్తా ప్రభ ప్రతినిధి)** పార్టీలు ఫిరాయించే వారిపై అనర్హత వేటు వేసే విషయంలో ఏపీ అసెంబ్లీ స్పీకర్, మండలి ఛైర్మన్ లు సీరియస్ గా, వేగంగా రియాక్ట్ అవుతున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో తాజాగా తెలుగుదేశం పార్టీలో చేరిన అధికార వైసీపీకి చెందిన శాసనమండలి సభ్యుడు జంగా కృష్ణమూర్తిపై అనర్హత వేటు వేశారు మండలి ఛైర్మన్ కొయ్యే మోషెన్ రాజు.అవును... పార్టీ ఫిరాయించిన వైసీపీ ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తిపై అనర్హత వేటు పడింది. పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం కింద అనర్హత వేటు వేయాలని మండలిలో వైసీపీ విప్ లేళ్ల అప్పిరెడ్డి ఇచ్చిన ఫిర్యాదుపై శాసనమండలి ఛైర్మన్ కొయ్యే మోషేన్ రాజు విచారణ నిర్వహించారు. ఈ నేపథ్యంలో... ఆయనపై అనర్హత వేటు వేస్తూ బుధవారం రాత్రి గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేశారు.కాగా... పార్టీ ఆవిర్భావం నుంచీ వైసీపీలోనే పని చేస్తూ వచ్చిన జంగా కృష్ణమూర్తి... ఇటీవల ముగిసిన సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేయడానికి గురజాల అసెంబ్లీ టికెట్ ను ఆశించారు. 2014లో గురజాల నుంచి పోటీ చేసి ఏడు వేల ఓట్ల తేడాతో ఓడిపోయారు. అయినప్పటికీ... పార్టీకి చేసిన సేవలను గౌరవిస్తూ ఆయనను శాసనమండలికి నామినేట్ చేశారు వైఎస్ జగన్.అయితే ఈ ఎన్నికల్లో కూడా తనకు గురజాల నుంచి అసెంబ్లీకి తిరిగి పోటీచేసే అవకాశం ఇవ్వాలంటూ జంగా కృష్ణమూర్తి విశ్వ ప్రయత్నాలు చేశారు. అయితే... సిట్టింగ్ ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డిని కాదని ఆయనకు టికెట్ కేటాయించడానికి వైసీపీ నాయకత్వం ఆసక్తి చూపలేదు. తమకున్న సమాచారం, సమీకరణల నేపథ్యంలో టిక్కెట్ నిరాకరించింది.దీంతో... సార్వత్రిక ఎన్నికల నోటిఫికేషన్ వెలువడటానికి కొన్ని రోజుల ముందు జంగా కృష్ణమూర్తి.. వైసీపీని వీడారు.. చంద్రబాబు సమక్షంలో తెలుగుదేశం పార్టీ కండువా కప్పుకొన్నారు. ఈ సమయంలో... పార్టీ ఫిరాయించిన నేపథ్యంలో ఆయనపై అనర్హత వేటు వేయాలంటూ విప్ లేళ్ల అప్పిరెడ్డి ఫిర్యాదు చేశారు. పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం కింద చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ సమయంలో ఆ ఫిర్యాదుపై తాజాగా శాసన మండలి ఛైర్మన్ కొయ్యే మోషెన్ రాజు స్పందించారు. ఇందులో భాగంగా... జంగా కృష్ణమూర్తిపై అనర్హత వేటు వేస్తూ గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేశారు.

# పిఠాపురానికి గుడ్ న్యూస్... డిప్యూటీ సీఎం కన్ఫాం..!?




**పిఠాపురం మే 16, (వార్తా ప్రభ ప్రతినిధి)** ఏపీలో సార్వత్రిక ఎన్నికల పోలింగ్ ముగిసింది. ఇక అందరి చూపూ జూన్ 4 వైపే ఉంది. ఆ రోజు కోసం కోట్ల కళ్లు ఎదురుచూస్తున్నాయని చెప్పినా అతిశయోక్తి కాదు. ఈ లోపు గెలుపుపై ఎవరి ధీమాలో వారు ఉండగా.. మరికొంతమంది వారి వారి ధీమాలపై బెట్టింగులకూ దుగుతున్నారని తెలుస్తుంది. ఈ సమయంలో ప్రధానంగా పిఠాపురం నియోజకవర్గానికి మాత్రం డిప్యూటీ సీఎం పదవి కన్ఫాం అని అంటున్నారు!అవును... ఏపీలో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో అత్యంత హాట్ టాపిక్ గా మారిన నియోజకవర్గాల్లో పిఠాపురం ఒకటనేది తెలిసిన విషయమే. ఈసారి ఎలాగైనా అసెంబ్లీ వెళ్లాలనే పట్టుదలపై ఉన్న జనసేన అధినేత పవన్ కల్యాణ్ అక్కడ నుంచి పోటీ చేస్తుండటంతో ఈ నియోజకవర్గంపై రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు.. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగువారిలోనూ తీవ్ర ఆసక్తి నెలకొంది!పైగా... 2019 ఎన్నికల్లో పోటీ చేసిన భీమవరం, గాజువాక నియోజకవర్గాల్లో ఓడిపోవడంతో ఈసారి భారీ మెజారిటీపై పవన్ భారీ ఆశలు పెట్టుకున్నారని అంటున్నారు. ఈసారి భారీ మెజారిటీతో గెలిచే అసెంబ్లీ అడుగుపెట్టాలని భావిస్తున్నారని అంటున్నారు. ఈ నేపథ్యంలో.. పవన్ గెలుపుకోసం జనసైనికులు, సినీ జనాలు, కుటుంబ సభ్యులు కూడా పట్టుదలతో ఎవరి స్థాయిలో వాళ్లు పనిచేశారు.మరోవైపు వంగా గీత కోసం వైసీపీ అన్ని రకాలుగానూ ప్రయత్నాలు చేసిందని చెబుతున్నారు. ఇక గీత గెలుపు విషయంలో కాపు ఉద్యమ నేత ముద్రగడకు కూడా బాధ్యతలు అప్పగించారు. ఇదే సమయంలో మిథున్ రెడ్డి ఈ నియోజకవర్గాన్ని ప్రిసేట్జ్ గా తీసుకున్నారు. పైగా వృద్ధులూ, మహిళలూ భారీగా పోలింగ్ లో పాల్గొనడంతో గీత తన గెలుపు పై పూర్తి ధీమాతో ఉన్నారు.2009 నుంచి చూస్తే... పిఠాపురం నియోజకవర్గంలో ప్రతీసారీ బలమైన త్రిముఖ పోటీనే జరిగింది. ఇందులో భాగంగా... 2009లో పీఆర్పీ నుంచి వంగ గీత, టీడీపీ నుంచి ఎస్.వి.ఎస్.ఎన్. వర్మ, కాంగ్రెస్ పార్టీ నుంచి ముద్రగడ పద్మనాభం పోటీ చేశారు. ఈ ఎన్నికల్లో ముగ్గురికీ 40వేల పైచులుకు ఓట్లు రాగా.. వంగ గీత 1,036 ఓట్ల మెజారిటీతో గెలిచారు. ఈ ఎన్నికలో ముగ్గురి మధ్యా టఫ్ ఫైట్ నడిచింది.ఇక 2014 విషయానికొస్తే... ఈసారి వర్మకు టీడీపీ టిక్కెట్ ఇవ్వకుండా హ్యాండ్ ఇవ్వడంతో ఆయన ఇండిపెండెంట్ గా పోటీ చేశారు. ఇక వైసీపీ నుంచి పెండెం దొరబాబు, టీడీపీ నుంచి పీవీ విశ్వం బరిలోకి దిగారు. ఈ ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి 15 వేలకు పరిమితమవ్వగా... వైసీపీ అభ్యర్థికి 50వేలు, వర్మకు 97వేల పైచిలుకు ఓట్లు వచ్చాయి!ఇలా ఇండిపెండెంట్ గా గెలిచిన వర్మ 2019లో టీడీపీ టిక్కెట్ దక్కించుకుని మరోసారి బరిలోకి దిగారు. ఈసారి కూడా త్రిముఖ పోరే నెలకొంది. ఇందులో భాగంగా... టీడీపీ నుంచి వర్మ, వైసీపీ నుంచి దొరబాబుతో పాటు జనసేన నుంచి శేషు కుమారి బరిలోకి దిగారు. ఈ ఎన్నికల్లో జనసేన నుంచి పోటీ చేసిన ఆమెకు 28వేల పైచిలుకు ఓట్లు వచ్చాయి.ఇక మిగిలిన టీడీపీ అభ్యర్థి వర్మకు 68 వేలు, దొరబాబుకు 83వేల పైచిలుకు ఓట్లు రావడంతో వైసీపీ అభ్యర్థికి 14,992 ఓట్ల మెజారిటీ దక్కింది. అయితే 2019లో టీడీపీ నుంచి పోటీ చేసిన వర్మ జనసేనకు మద్దతివ్వాల్సి రాగా.. జనసేన నుంచి పోటీ చేసిన శేషు కుమారి ఇటీవల వైసీపీలో జాయిన్ అయ్యారు. పెండెం దొరబాబూ వైసీపీలో ఉన్నారు. దీంతో... ఈసారి ఏ పార్టీకి ఏస్థాయి మెజారిటీ రాబోతుందనేది ఆసక్తిగా మారింది.అయితే... అత్యంత రసవత్తరంగా జరిగిన పిఠాపురం అసెంబ్లీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థిగా పవన్ కల్యాణ్ గెలిచినా.. వైసీపీ నుంచి వంగ గీత గెలిచినా డిప్యూటీ సీఎం కన్ ఫాం అని అంటున్నారు. కూటమి అధికారంలోకి వస్తే చంద్రబాబు సీఎం అవ్వడం ఎంత గ్యారెంటీనో.. పవన్ కు డిప్యూటీ సీఎం ఇవ్వడం కూడా అంతే గ్యారెంటీ అని అంటున్నారు పరిశీలకులు.మరోపక్క... పిఠాపురంలో తన అభ్యర్థి వంగా గీతను గెలిపిస్తే డిప్యూటీ సీఎం పదవి ఇస్తానని జగన్ ఇప్పటికే బలమైన హామీ ఇచ్చారు. ఒకవేళ ఏపీలో వైసీపీ అధికారంలోకి వచ్చి పిఠాపురంలో వంగ గీత గెలవకపోయినా.. కాపు వర్గం ఖాతాలో ఆమెకు జగన్ డిప్యూటీ సీఎం పదవి ఇచ్చే అవకాశాన్ని కొట్టిపారేయలేమని చెబుతున్నారు.దీంతో... పిఠాపురంలో ఎవరు గెలిచినా, రాష్ట్రంలో ఎవరు అధికారంలోకి వచ్చినా... ఆ నియోజకవర్గానికి ఉప ముఖ్యమంత్రి పదవి మాత్రం ఖాయంగా కనిపిస్తోందని అంటున్నారు!! అయితే... ఆ డిప్యూటీ సీఎం ఎవరనేది తెలియాలంటే మాత్రం జూన్ 4 వరకూ ఆగాల్సిందే!

# టీడీపీ మహానాడు వాయిదా... చంద్రబాబు ఆలోచన ఏమిటి?



**అమరావతి మే 16, (వార్తా ప్రభ ప్రతినిధి)** ఏపీలో ఈ నెల 13 వరకూ ఓ రకమైన చర్చ జరిగితే... పోలింగ్ పూర్తయిన తర్వాత సుమారు 20 రోజుల పాటు ఫలితాల కోసం వేచి చూడాల్సి రావడంతో మరోరకం చర్చ తెరపైకి వచ్చింది. ఇందులో భాగంగా ఈ ఎన్నికల్లో వైసీపీ మళ్లీ అధికారంలోకి వస్తుందా.. లేక, కూటమి సత్తా చాటుతుందా అనే చర్చ సర్వత్రా సాగుతోంది. ఈ విషయంలో ఎవరి ధీమా వారికుందని తెలుస్తుంది.ఇందులో భాగంగా ఏపీలో కచ్చితంగా అధికారంలోకి వచ్చేది కూటమే అని.. క్లీన్ స్వీప్ చేయబోతున్నామని ఇటీవల వారణాసిలో చంద్రబాబు స్పందించారు. ఇదే సమయంలో అధికారంలోకి కూటమి వస్తుంది.. 15 సీట్లకు తగ్గకుండా జనసేన గెలుచుకుంటుందని ఆ పార్టీ నేతలు అంతే బలంగా చెబుతున్నారు. మరోపక్క... 135 సీట్లతో కూటమి అధికారంలోకి రావడం ఖాయమని టీడీపీ సీనియర్ నేత, మాజీమంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి బలంగా చెబుతున్నారు!ఆ సంగతి అలా ఉంటే... ఈ సమయంలోనే టీడీపీ అధినేత చంద్రబాబు కీలక నిర్ణయం తీసుకున్నారు. ఇందులో భాగంగా.. ఈనెల 27, 28న జరగాల్సిన టీడీపీ మహానాడు వాయిదా వేస్తూ నిర్ణయించారు! అందుకు వారు చెబుతున్న కారణం... జూన్ 4న ఎన్నికల ఫలితాలు, ప్రభుత్వం ఏర్పాటు హడావుడిలో ఉండటమేనట. ఈ విషయాన్ని టెలీ కాన్ ఫరెన్స్ లో చంద్రబాబు.. పార్టీ శ్రేణులకు సూచించారు.అయితే... మహానాడు మాదిరిగానే అన్ని గ్రామాల్లోనూ ఎన్టీఆర్ కు నివాళి, పార్టీ జెండాల ఎగురవేత, రక్తదాన శిబిరాలు ఉంటాయని చంద్రబాబు వెల్లడించారు. ఇదే సమయంలో.. తిరిగి మహానాడు ఎప్పుడు నిర్వహిచాలి..?, ఏయే తేదీల్లో నిర్వహించాలనే విషయాలపై మరోసారి ప్రకటన చేద్దామని బాబు తెలిపారు! దీంతో... ఈ నిర్ణయంపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.ఇందులో భాగంగా... గెలుపుపై పూర్తి ధీమాతో ఉన్న చంద్రబాబు %ఢ% కో... మహానాడును వాయిదా వేయకుండా ఉండి ఉండాల్సిందని చెబుతున్నారు. ఫలితాల విడుదల తర్వాత జరిగే సంబరాలకంటే ముందు.. ప్రీ రిలీజ్ ఈవెంట్ లా ఇది రికార్డ్ సృష్టించేదని అంటున్నారు.

## ఈటల రాజేందర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన నాగారం మున్సిపల్ చైర్మన్ చంద్రారెడ్డి





**కీసర,నాగారం,మే,16:(వార్తా ప్రభ)**నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి గురువారం ఈటల రాజేందర్ ను వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. చంద్రా రెడ్డి ఆధ్వర్యంలో నాగారం మున్సిపాలిటీ పరిధిలోని సీనియర్ నాయకులు మహిళా మోర్చా సభ్యులు మరియు కార్యకర్తలు తో కలిసి మర్యాదపూర్వ కంగా కలవడం జరిగింది. ఈటెల రాజేందర్ ను పుష్పగుచ్చం అందజేసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా చైర్మన్ చంద్రారెడ్డి మాట్లాడుతూ అద్భుత విజయాన్ని అందిస్తామన్నారు. జూన్ 4న విజయోత్సవం జరుపుకుంటామని మొదటి మంత్రిమండలిలో మీరు కేంద్రమంత్రి అవుతారని నాగారం మున్సిపల్ చైర్మన్ చంద్రారెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏనుగు సుదర్శన్ రెడ్డి, బీజేపి నాయకులు, కార్యకర్తలు అభిమానులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## 1969 తొలిదశ ఉద్యమ నాయకుడు రాందాస్ కు ఘన నివాళి



**భద్రాద్రి కొత్తగూడెంమే 16, (వార్తా ప్రభ ప్రతినిధి),** ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర తొలిదశ ఉద్యమకారుడు కొలిశెట్టి రామదాస్ స్మృతి తెలంగాణ సమాజానికి తీరని లోటని 1969 ఉద్యమకారుల సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేజీఎస్ మాథ్యూస్ అన్నారు. గురువారం స్థానిక కొత్తగూడెం బస్టాండ్ సెంటర్లో రాందాస్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాథ్యూస్ మాట్లాడుతూ 1969 కంటే ముందు నుంచే రామదాస్ ఉద్యమాన్ని నడిపారని, పెద్ద మనుషుల ఒప్పందానికి తూట్లు పొడుస్తున్న తరుణంలో 'తెలంగాణ ప్రాంతీయ రక్షణ సమితి' పేరిట ఇల్లందులో ఓ కార్యాలయాన్ని తెరిచారని గుర్తు చేశారు. అలాంటి ఉద్యమ నేత గురించి తెలంగాణ సమాజం తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యమసమితి నాయకులు తాండ్ర కృష్ణారావు, కూచన కృష్ణారావు, టీ రామచందర్, కందుకూరి బ్రహ్మయ్య, నాగేశ్వర్ రావు, లక్ష్మీ నారాయణ, షేక్ జానిపాష, కందుకూరి మదనయ్య, దేవసాని నాగయ్య, అబ్బా రాజయ్య, గౌస్ పాషా తదితరులు పాల్గొన్నారు..

# పథకాల లబ్ధిదారులకు 14 వేల 165 కోట్లు వెంటనే చెల్లించాలి

## సిటిజన్స్ ఫర్ డెమోక్రసీ




**గుంటూరు :మే 16, (వార్తా ప్రభ ప్రతినిధి)** ఎన్నికల ముందు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి హడావిడి చేసి ఎన్నికల లబ్దిదారులకు 14 వేల 165 కోట్లు వెంటనే చెల్లించడానికి ప్రయత్నించారని ఎన్నికల సంఘం ఎన్నికల అనంతరం లబ్దిదారులకు పంపిణీ చేయాలని ఆదేశించినా ఇప్పటివరకు ఆ వైపు దృష్టి మళ్లించలేదని సిటిజన్స్ ఫర్ డెమోక్రసీ సంయుక్త కార్యదర్శి వల్లంరెడ్డి లక్ష్మణ రెడ్డి తెలిపారు. గుంటూరులో సిటిజన్స్ ఫర్ డెమోక్రసీ కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో ప్రసంగించారు. దాదాపు 82% ఓటింగ్ జరగడం ఆంధ్రప్రదేశ్ లో మొదటిసారి అని దేశవ్యాప్తంగా ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికల్లో అత్యధిక ఓటింగ్ శాతం ఆంధ్రప్రదేశ్లో జరిగిందని వివరించారు. చెదురుముదురు సంఘటనలు మినహా అన్ని ప్రాంతాల్లో ప్రశాంతంగా ఎన్నికలు జరిగాయని ఒక్క రీపోలింగ్ జరగాల్సిన అవసరం రాలేదన్నారు. ఎన్నికల అనంతరం చంద్రగిరి, మాచర్ల,గురజాల, తాడిపత్రి ప్రాంతాలలో జరుగుతున్న ఘర్షణలను నివారించడంలో పోలీసు యంత్రాంగం విఫలం అయిందన్నారు. భారతదేశంలోని అత్యధిక ఎన్నికల వ్యయం జరిగిన రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ కనబడుతుందని అన్ని రాజకీయ పార్టీలు అభ్యర్థులు కలిసి దాదాపు 30 వేల కోట్లు ఖర్చు చేశారని అంచనా వేస్తున్నామన్నారు. ఓటర్ల జాబితాను నిరంతరం ప్రక్షాళన చేస్తూ కొత్త ఓటర్లను చేరుస్తూ మరణించిన వారి ఓట్లను డబుల్ ఎంట్రీలను తీసివేస్తూ ఉంటే ఓటింగ్ శాతం మరింత పెరిగేదన్నారు. ఒకే ఇంట్లోని ఓట్లు ఒకే పోలింగ్ బూత్ లో కాకుండా వివిధ పోలింగ్ బూత్ లలో ఉండడం వలన విడితట ఇబ్బంది పడ్డారన్నారు. 60 సంవత్సరాలు నిండిన సీనియర్ సిటిజన్స్ కు ప్రత్యేక క్యూ ఉంటే బాగుండేదన్నారు. ఆంధ్రప్రదేశ్ లో ఓటింగ్ శాతం పెరగడానికి ప్రధానంగా పట్టణ ఓటింగ్ శాతం పెరగడానికి సిటిజన్స్ ఫర్ డెమోక్రసీ గత ఆరు నెలలుగా చేసిన కృషి ఫలించిందన్నారు. సదస్సులు ,రౌండ్ టేబుల్ సమావేశాలు, కళా యాత్రలు ద్వారా ఓటర్లను జాగృతులను చేసామన్నారు. సిటిజన్ ఫర్ డెమోక్రసీ ఆంధ్రప్రదేశ్ లోని పౌర సంస్థలు, ప్రజాసంఘాలు, మేధావులను కలుపుకొని బలమైన పౌర వేదికను నిర్మిస్తామని తెలిపారు. గెలిచిన అభ్యర్థులు రాజకీయ అవినీతికి పాల్పడకుండా ఉండేటట్లు రాజకీయ అవినీతిపై సహజ వనరుల దోపిడీపై బలమైన పౌర సమాజం పోరాడాలన్నారు. అలా చేయడం ద్వారానే భవిష్యత్తులో ఎన్నికల వ్యయం తగ్గి మంచి అభ్యర్థులు ఎన్నికల బరిలో ఉండగలరన్నారు.రంగం ప్రజా సంస్కృతిక వేదిక కన్వీనర్ ఆర్.రాజేష్ ఓటు ప్రాధాన్యతని తెలియజేస్తూ పాటలతో సభికులను అలరించారు. వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి సంయుక్త కార్యదర్శి సిటిజన్స్ ఫర్ డెమోక్రసీ, పి.వి. మల్లికార్జునరావు ఏపీ ఎన్నికల నిఘా వేదిక గుంటూరు జిల్లా కార్యదర్శి, ప్రొఫెసర్ ఎస్.అరవింద్ అధ్యక్షులు, సెంటర్ ఫర్ సోషల్ సైకాలజీ, డా"ప్రత్యూష సుబ్బారావు ప్రముఖ సైకాలజిస్ట్, బత్తుల కృష్ణయ్య స్టెప్ అధ్యక్షులు.మీడియా సమావేశంలో ప్రసంగించారు.

## ఈ ఆకు తింటే డయాబెటిస్‌కు ఓం బీమ్ బుష్.. రోగానికి మడతపెట్టినట్లే..



ఆధునిక కాలంలో మధుమేహ వ్యాధి ప్రపంచమంతటా వేగంగా విస్తరిస్తోంది. భారత్‌తో సహా అనేక దేశాల్లో మధుమేహ వ్యాధిగ్రస్తుల సంఖ్య గణనీయంగా పెరుగుతోంది. ఇది సంక్లిష్టమైన వ్యాధి.. దీనికి మందు అంటూ ఏదీ లేదు.. రోగి తన రక్తంలో చక్కెర స్థాయిని ఎల్లప్పుడూ తనిఖీ చేయాలి. అంతేకాకుండా.. చక్కెర స్థాయిలు పెరగకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటుండాలి.. కొద్దిపాటి అజాగ్రత్తగా వ్యవహరించిన ప్రాణాంతకం కావొచ్చు.. ఎందుకంటే ఇది మూత్రపిండాల వ్యాధి, గుండెపోటు వంటి వ్యాధుల ప్రమాదాన్ని పెంచుతుంది. అటువంటి పరిస్థితులలో, రోగులు గ్లూకోజ్ స్థాయిలను నియంత్రించగల ఆహారాన్ని ఎంచుకోవాలి. డయాబెటిస్ నిర్ధారణ అయిన వారు.. వ్యాయామాలు చేయడంతోపాటు..తీసుకునే ఆహారంపై దృష్టిపెట్టాలి.. మంచి జీవనశైలిని అవలంభించాలి.. అయితే, డయాబెటిక్ రోగులకు మెంతులు లేదా మెంతికూర తీసుకోవడం చాలా ప్రయోజనకరమని, ఇంకా రైతాలో మెంతి ఆకులను కలిపి తీసుకుంటే ఇంకా మేలని నిపుణులు సూచిస్తున్నారు. మెంతులు లేదా మెంతికూర డయాబెటిస్ రోగులకు దివ్యౌషధంగా పనిచేస్తుంది కావున ఆహారంలో చేర్చుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. మెంతికూర రైతా శరీరానికి ఎలా ఉపయోగపడుతుందో ఇప్పుడు తెలుసుకుందాం. మెంతి ఆకులు – విత్తనాలను తీసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలు.. మెంతి ఆకుల ద్వారా ఆహార సువాసన పెరుగుతుంది. పొటాషియం, కాల్షియం, ఐరన్, మాంగనీస్, విటమిన్ ఎ, విటమిన్ బి6, విటమిన్ సి, విటమిన్ కె, ఫోలిక్ యాసిడ్, రిబోఫ్లిన్, కాపర్ ఇందులో పుష్కలంగా ఉన్నాయి. అందుకే ఇది ఆరోగ్యానికి చాలా ప్రయోజనకరంగా పరిగణిస్తారు. ఇది మధుమేహానికి వ్యతిరేకంగా ప్రభావవంతంగా పనిచేస్తుంది. ఎందుకంటే ఇందులో కరిగే ఫైబర్ పుష్కలంగా ఉంటుంది, ఇది కార్బోహైడ్రేట్ల శోషణను నెమ్మదిస్తుంది.. రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గించడంలో సహాయపడుతుంది. మీకు కావాలంటే, మీరు మెంతి గింజలను కూడా ఉపయోగించవచ్చు. ఇది డయాబెటిక్ రోగులకు ఉపయోగకరంగా ఉంటుంది. దీని కారణంగా రక్తంలో చక్కెర స్థాయిని తగ్గించవచ్చు. మధుమేహంలో మెంతి నీరు కూడా చాలా మేలు చేస్తుంది. ఇందుకోసం మెంతికూరను రాత్రంతా వేడి నీటిలో నానబెట్టి వడగట్టి ఉదయాన్నే తాగాలి. కావాలంటే మెంతికూరను నీళ్లలో మరిగించిన తర్వాత ఆ నీటిని చల్లార్చి తాగవచ్చు.

## హింసపై గవర్నర్ కు ఫిర్యాదు చేసిన వైయస్సార్ సిపి ప్రతినిధి బృందం

- చంద్రబాబు ప్రోద్భలంతోనే టిడిపి కార్యకర్తలు హింసాత్మక ఘటనలకు పాల్పడ్డారు
- చంద్రబాబుతోపాటు ఘటనకు కారకులైన వారిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలి
- గవర్నర్‌ను కలిసిన వారిలో మంత్రి బొత్సతో పాటు మంత్రి మేరుగ నాగార్జున, ఎంపీ మోపిదేవి వెంకటరమణ, ఎమ్మెల్యే పేర్ని నాని, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి.



**విజయవాడ,మే 16, (వార్తా ప్రభ ప్రతినిధి)** పోలింగ్ రోజున, పోలింగ్ తర్వాత వైయస్సార్ సీపీ శ్రేణుల పై టీడీపీ చేసిన దాడులపై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి బృందం గవర్నర్‌కు ఫిర్యాదు చేసింది. మంత్రి బొత్స సత్యనారాయణ ఆధ్వర్యంలో వైయస్ఆర్ సీపీ ప్రతినిధి బృందం గురువారం రాజ్ భవన్‌లో గవర్నర్ అబ్దుల్ నజీర్‌ని కలిసింది. టీడీపీ దాడులపై గవర్నర్ కు వైయస్సార్ సిపి నేతలు ఫిర్యాదు చేశారు. పల్నాడు, అనంతపురం తదితర జిల్లాలలో పోలీసు అధికారుల వైఫల్యంపై కూడా వైయస్ఆర్ సీపీ ఫిర్యాదు చేసింది. గవర్నర్‌ను కలిసిన వారిలో మంత్రి బొత్సతోపాటు మంత్రి మేరుగ నాగార్జున, ఎంపీ మోపిదేవి వెంకటరమణ, ఎమ్మెల్యే పేర్ని నాని, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి,చిలకలూరిపేట పార్టీ అభ్యర్ధి మనోహర్ నాయుడు,స్టేట్ గ్రీవెన్స్ సెల్ చైర్మన్ నారాయణ మూర్తి,పార్టీ నేతలు ఈ బృందంలో ఉన్నారు. చంద్రబాబు ప్రోద్భలంతోనే టిడిపి కార్యకర్తలు హింసాత్మక ఘటనలకు పాల్పడ్డారని, చంద్రబాబుతోపాటు ఘటనకు కారకులైన వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఎన్నికల సంఘం పోలీసు అధికారులను పలుచోట్ల మార్పులు చేసిన తర్వాత రాష్ట్రంలో హింసాత్మక సంఘటనలు పెరిగాయని ఫిర్యాదులో పేర్కొన్నారు. పల్నాడు, అనంతపురం, తదితర జిల్లాలతో పాటు వివిధ జిల్లాల్లో పోలీసు అధికారుల తీసుకున్న చర్యలలో లోపాలను కూడా ఫిర్యాదులో ప్రస్తావించారు. నిష్పక్షపాతంగా జరిగే ఎన్నికల ప్రక్రియను పర్యవేక్షించేందుకు ఎన్నికల సంఘం నియమించిన రిటైర్డ్ ఐపీఎస్ అధికారి, పోలీసు అబ్జర్వర్ అయిన దీపక్ మిశ్రా పక్షపాతంతో వ్యవహరించడంపై గవర్నర్ దృష్టికి తీసుకువచ్చింది. మిశ్రా టీడీపీతో కుమ్మక్కయ్యారని, ఎన్నికల ప్రక్రియను దెబ్బతీస్తూ తనకు అప్పగించిన బాధ్యతకు తూట్లు పొడిచాడని ఫిర్యాదులో పేర్కొంది. దాడులకు కారణమైన వారందరిపై తగిన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో గవర్నర్‌ను అభ్యర్థించారు. మంత్రి బొత్స సత్యన్నారాయణ మాట్లాడుతూ చంద్రబాబు ప్రోద్భలంతోనే టీడీపీ కార్యకర్తలు దాడులకు దిగారు. చంద్రబాబుతో పాటు హింసకు కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలి. పోలింగ్ తర్వాత జరుగుతున్న హింస ఆందోళన కలిగిస్తోంది. ఆయా ప్రాంతాల్లో ఉన్న పోలీసుల పనితీరుపై ఫిర్యాదు చేశాం. ఎన్నికల అబ్జర్వర్ దీపక్ మిశ్రా పక్షపాతంగా వ్యవహరిస్తున్నారు. టీడీపీ వాళ్లు ఫిర్యాదు చేస్తే విచారణ లేకుండా చర్యలు తీసుకున్నారు. అబ్జర్వర్‌గా ఉన్న దీపక్ మిశ్రా పై న్యాయ విచారణ చేయాలి. ఎన్నికల సంఘం నుంచి రిపోర్ట్ తెప్పించుకుని దీపక్ మిశ్రాను మార్చాలని గవర్నర్‌ను కోరామని అన్నారు. మంత్రి మేరుగు నాగార్జున మాట్లాడుతూలి రాష్ట్రంలో ఎన్నికలు జరగక ముందు జరిగిన తరువాత పరిణామాలను గవర్నర్ కు వివరించామన్నారు.కొందరు పోలీసు అధికారులు టీడీపీకి కొమ్ము కాశారు.పోలీసు అధికారులుగా ఉన్న భక్షి, త్రిపాఠి, బిందు మాధవ్ పై చర్యలు తీసుకోవాలని కోరామని వివరించారు.పోలిసు అబ్జర్వర్ గా వచ్చి దీపక్ మిశ్రా టీడీపీ నేతలతో కుమ్మక్కయారు.కౌంటింగ్ ను ప్రభావితం చేయాలని చూసే అవకాశం ఉంది. వైయస్సార్ సిపి నేతలే టార్గెట్ గా దీపక్ మిశ్రా ఎపిలో ఉన్న పోలీసుఅధికారులపై ఒత్తిడి తెస్తున్నారని అన్నారు. ఎంపీ మోపిదేవి వెంకటరమణ మాట్లాడుతూలి శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా దీపక్ మిశ్రా వ్యవహరిస్తున్నారు.దీపక్ మిశ్రా తనకున్న అధికారాలను దుర్వినియోగం చేస్తున్నారు.అల్లర్లు జరిగిన ప్రాంతాల్లో ప్రధాన కారణం దీపక్ మిశ్రానే గొడవలు ఆగకుండా మరింత ప్రేరేపించేలా దీపక్ మిశ్రా చూస్తున్నారని వివరించారు.కౌంటింగ్ ప్రక్రియ సజావుగా సాగేలా ఉండాలి అంటే దీపక్ మిశ్రాను తొలగించాలని కోరారు. మాజి మంత్రి పేర్నినాని మాట్లాడుతూ దీపక్ మిశ్రా అధికారులను బెదిరిస్తున్నారని అన్నారు. ఉద్దేశ పూర్వకంగా దీపక్ మిశ్రాను ఏపీలో ఎన్నికల కోసం బీజేపీ–టీడీపీ తెచ్చింది. అతని వల్లే ఈ విధ్వంసం జరిగింది. రాష్ట్రంలో టీడీపీ దాడులకు పాల్పడుతున్న ప్రాంతాల్లోని మా పార్టీ నాయకులతో సీఎం వైయస్ జగన్ ఇప్పటికే మాట్లాడారు. సంయమనంతో ఉండాలని పార్టీ శ్రేణులకు సీఎం వైయస్ జగన్ సూచించారు. దీపక్ మిశ్రా విజయవాడ వచ్చిన దగ్గర నుంచి టీడీపీ సానుభూతి పరులైన రిటైర్డు అధికారులను కలిశారు. జిల్లా ఎస్పీలను కూడా దీపక్ మిశ్రా బెదిరిస్తున్నారు. పోలింగ్ పూర్తయినా కూడా దీపక్ మిశ్రా ఏపీ వదిలి వెళ్లటం లేదు. జిల్లాల్లో ఉన్న అందరూ అధికారులను లొంగ తీసుకునే ప్రయత్నాలు చేస్తున్నారు.దీపక్ మిశ్రా కాల్ డేటా బయట పెట్టాలని కోరారు. దీపక్ మిశ్రా స్థానంలో సర్వీస్‌లో ఉన్న అధికారిని నియమించాలని గవర్నర్‌ను కోరామని అన్నారు.

# ఏపీలో అధికార మార్పిడి తప్పదు

- దేశంలోనూ అదే పరిస్థితి
- జగన్ ది ప్రతికూల దృక్పథం
- మోదీ చేతుల్లో ఎన్నికల కమిషను కీలు బొమ్మ
- సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె.నారాయణ




**తిరుపతి: మే 16, (వార్తా ప్రభ ప్రతినిధి)**"ఏపీలో అధికార మార్పిడి తప్పదు. దేశంలోనూ ఇదే పరిస్థితి. పాలకుల విధానాలతో విసుగెత్తిన జనం... తమ అభిప్రాయం ఓటు రూపంలో చూపటానికి పోలింగ్ కేంద్రాలకు పోటెత్తారు. అందుకే ఈ సార్వత్రిక ఎన్నికల్లో ఓటింగ్ శాతం బాగా పెరిగింది. ఏపీలో జగన్ ఓటమి ఖాయం. జగన్ ది మొదటి నుంచి ప్రతికూల దృక్పథమే. ఆయన అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజావేదిక కూల్చడం... రివర్స్ టెండరింగ్ కు వెళ్లడం. ఇందుకు నిదర్శనం. కేంద్రంలో బీజేపీకి పరాభవం తప్పదు. ఉత్తరభారతదేశంలో బీజేపీకి ఎదురు దెబ్బ తగులుతోంది. అందుకే దక్షిణాదిపై వారు దృష్టి సారించారు. మోదీ చేతిలో కేంద్ర ఎన్నికల కమిషను కీలు బొమ్మగా మారింది. ఆయన చెప్పినట్లు నిర్ణయాలు తీసుకుంటోంది" అని భారత కమ్యూనిస్టు పార్టీ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె.నారాయణ అన్నారు. తిరుపతి నగరం బైరాగపట్టెడలో గల గంధమనేని శివయ్య భవన్ లో గురువారం ఆయన మీడియాతో మాట్లాడారు. మోదీకి అనుకూలంగా ఎన్నికలు జరిగే విధంగా కేంద్ర ఎన్నికల కమిషన్ వ్యవహరిస్తోందన్నారు. అందుకే వారణాసి ప్రాంతంలో చివరి విడత ఎన్నికలు నిర్వహించడానికి ఏర్పాట్లు చేసిందని నారాయణ ఆరోపించారు. ఈ ఎన్నికల్లో ఉత్తర భారతంలో ఎన్డీయే కూటమి 40 నుంచి 45శాతం సీట్లు కోల్పోతుందన్నరు. ఢిల్లీలో ఒక్క సీటు కూడా బీజేపీకి రాదన్నారు. యూపీ, గుజరాత్ లో కూడా బీజేపీకి సీట్లు తగ్గుతాయన్నారు. మహారాష్ట్రలోనూ అదే పరిస్థితి అన్నారు. అందుకే వారు దక్షిణ భారతంపై దృష్టి పెట్టారన్నారు. ఓటమి భయంతో మైండ్ గేమ్ ఆడుతున్నారన్నారు. బీజేపీ ఆత్మరక్షణ విధానం మనకు స్పష్టంగా కనిపిస్తోందన్నారు. మొదట అయోధ్య పేరుతో ఓట్లు రాబడదామని చూశారని... అది వీలు కాకపోవడంతో మోదీ గ్యారంటీ ప్రచారం చేశారని.. అదీ కుదరక పోవడంతో తాళిబొట్లు లాగేస్తారంటూ మత వైషమ్యాలు రెచ్చ గొట్టడానికి కుట్ర చేశారన్నారు. ప్రధానమంత్రిగా ఉన్న వ్యక్తి భారత రాజ్యాంగానికి వ్యతికంగా మాట్లాడమే ఇందుకు నిదర్శనమన్నారు. ఓటమి భయంతోనే మోదీ ప్రభుత్వం సీఏఏ కింద ఇటీవల 16మంది పౌరసత్వం ఇచ్చారని నారాయణ చెప్పారు. కేంద్రంలో మోదీ ప్రభుత్వం మళ్లీ ప్రమాణ స్వీకారం చేసే ప్రసక్తే లేదన్నారు. దాని ప్రభావం ఇతర రాష్ట్రాలపై పడే అవకాశం ఉందని నారాయణ అభిప్రాయపడ్డారు. మోదీ విధానాలతో విసుగెత్తిన జనం... ఆయన్ను ఓడించడానికి కంకణం కట్టుకున్నారని... అందుకు దేశ వ్యాప్తంగా ఈ ఎన్నికల్లో ఓటింగ్ శాతం పెరిగిందన్నారు. నరేంద్రమోదీది హోల్ సేల్ అవినీతి అని... అందుకే డబ్బుతో ఓటర్లను ప్రలోభ పెట్టారన్నారు. మోదీకి ఆస్తులు లేవని ప్రకటించడం విడ్డూరంగా ఉందన్నారు. అదానీ ఆస్తులు మొత్తం మోదీవేనని నారాయణ ఎద్దేవా చేశారు. మోదీ హయాంలోనే రూ.16లక్షల కోట్లు అప్పు ఎగ్గొట్టి దేశం విడిచి పారిపోయారని... ఇందులో విజయ్ మాల్యా తప్ప మిగతా వారందరూ గుజరాత్ వారేనని ఆయన చెప్పారు. మన్మోహన్ సింగ్ హయాంలో ఎవరూ దేశం విడిచి పోలేదని... అప్పు ఎగ్గొట్టిన వారందరూ జైలుకు పోయారని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. దేశంలో డ్రగ్స్ వ్యాపారానికి ప్రధాన కారకులు అదానీ అని నారాయణ ఆరోపించారు. అందుకే అదానీ దేశంలోని ఓడరేవులు అన్నీ తన ఆధీనంలోనికి తెచ్చుకుంటున్నారన్నారు. భారతదేశానికి మంచి శుభపరిణామం వస్తుందని... కేరళలో బీజేపీకి ఓట్లు రావచ్చునోమో కానీ సీట్లు రావన్నారు. కర్ణాటకలో ఉన్న సీట్లు పోతాయన్నారు. ఏపీలో టీడీపీ దయ వలన ఒకటో రెండో సీట్లు రావచ్చన్నారు. తెలంగాణాలో నాలుగు సీట్లు రావచ్చని ఆయన అభిప్రాయ పడ్డారు. ఇందుకు కారణం కాంగ్రాస్ కలుపుగోలు తనం లేకనపోవడమేనన్నారు. తమిళనాడులో స్టాలిన్ అందరినీ ఏకతాటిపైకి తీసుకురావడంలో సఫలం చెందారన్నారు. ఆ పద్ధతి కాంగ్రెస్ పార్టీ చేయలేక పోయిందన్నారు. అయినా జనం కాంగ్రెస్ కే ఓటు వేస్తున్నారన్నారు. ఇక ఏపీలో జగన్ ఐదేళ్ల పాటు మోదీని పల్లకీలో మోశారన్నారు. అందుకే మోదీ మొదట్లో చిలుకలూరినపేట సభలో జగన్ ను విమర్శించలేదన్నారు. జగన్ ఓటమి ఖాయం కావడంతో రెండవ దఫా పర్యటనలో మోదీ విమర్శించడం మొదలు పెట్టారన్నారు. జగన్ పై మోదీ ఆరోపణలు చేసినపుడు ఎందుకు అరెస్టు చేయలేదని నారాయణ ప్రశ్నించారు. ఏపీలో ల్యాండ్, వైన్, శ్యాండ్ ఇలా ఎన్నో అక్రమాలకు పాల్పడిన జగన్ ను వెంటనే అరెస్టు చేయాలని నారాయణ డిమాండు చేశారు. మోదీవి అన్నీ నాటకాలే అన్నారు. ఇక బటన్ నొక్కి నొక్కి చివరకు జగన్ అధికారం కోల్పోతున్నాడన్నారు. ప్రతికూల ఆలోచన విధానంతోనే జగన్ ఓటమి పాలవుతున్నారన్నారు. ఎన్నికల తరువాత వ్యక్తిగత ద్వేషాలు అవసరం లేదని నారాయణ హితవు పలికారు. ఏపీలో వైసీపీ నేతలు విధ్యంసాలకు తెరలేపుతున్నారని ఆయన ఆరోపించారు. రాజకీయ విధానాలనే జనం నమ్ముతారని... అయితే జగన్ నిత్యం సంక్షేమం పేరుతో రాష్ట్రాన్ని అంధకారంలోకి నెట్టారన్నారు. ఎన్ని రకాలుగా అవినీతి చేయవచ్చో జగన్ నిరూపించారని నారాయణ చెప్పారు. పోలింగ్ కాక ముందు జగన్ ఇంటర్వ్యూ చూశానని... ఆయనకు ఓటమి భయం స్పష్టంగా కనిపించిందన్నారు. పోలింగ్ తరువాత సజ్జల రామక్రిష్ణారెడ్డి ప్రెస్ మీట్ లో కూడా అధికారం కోల్పోతున్నామన్న ఆవేదన కనిపించిందన్నారు. ఏపీలో ఎట్టి పరిస్థితుల్లో వైసీపీ అధికారంలోకి వచ్చే అవకాశమే లేదని నారాయణ చెప్పారు. జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను తీవ్రంగా ఖండిస్తున్నానన్నారు. రాజకీమాలు శాశ్వతం కాదని.. పదవిలో ఉన్నా లేక పోయినా మంచి విధానాలతో ముందుకు పోవాలని నారాయణ హితవు పలికారు. అనంతరం సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ.రామానాయుడు మాట్లాడుతూ... ఓటింగ్ శాతం పెరగడం వలన వైసీపీ మళ్లీ అధికారంలోకి వస్తుందని ఆ పార్టీ నేతలు చెబుతున్న మాటల్లో వాస్తవం లేదన్నారు. ఓటింగ్ శాతం పెరగడమనేది మార్పుకు సంకేతమని రామానాయుడు అభిప్రాయపడ్డారు. ఇక తిరుపతిలో చంద్రగిరి టీడీపీ అభ్యర్థి పులివర్తి నానిపై జరిగిన దాడిని... మీడియా వారిపై పోలీసులు లాఠీ ఛార్జి చేసిన ఘటనలను రామానాయుడు ఖండించారు. అదేవిధంగా ఆంధ్రజ్యోతి అసిస్టెంటు ఎడిటర్ ఆర్ ఎం ఉమామహేశ్వరరావుపై తిరుపతి శాసనసభ్యులు భూమన కరుణాకర్ రెడ్డి ఆరోపణలు చేయడం బాధాకరమన్నారు. ప్రపంచ తెలుగు మహాసభల సందర్భంగా కరుణాకర్ రెడ్డి గురించి ఉమామహేశ్వరరావు ఎంతో గొప్పగా రాశారన్నారు. అయితే నేడు వ్యతిరేక వార్తలు రాశారని భూమన ఇలా ఆరోపణలు చేయడం మంచిది కాదని రామానాయుడు హితవు పలికారు. పత్రికా స్వేచ్ఛను కాపాడటానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో సీపీఐ జిల్లా కార్యదర్శి పి.మురళి, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాధాకృష్ణ, తిరుపతి నగర కార్యదర్శి విశ్వనాథ్, చిన్నం పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

## రాత్రిపూట పాలలో చిటికెడు ఈ పొడిని కలిపి తాగితే.. ఎన్ని లాభాలో తెలుసా..? ఖచ్చితంగా తెలుసుకోండి



పాలు తాగడం ఆరోగ్యానికి లాభదాయకంగా పరిగణించబడుతుంది. కానీ, కొన్నిసార్లు సాధారణ పాల కంటే పోషకాలు కలిపిన పాలు తాగడం వల్ల అత్యంత ప్రయోజనకరంగా ఉంటుంది. ఇందులోభాగంగా జాజికాయ కలిపిన పాలను తాగడం వల్ల ఆరోగ్యం మెరుగుపడటమే కాకుండా అనేక రోగాలు శరీరానికి దూరంగా ఉంచుతుంది. మనస్సును ప్రశాంతంగా ఉంచడంతో పాటు, మంచి నిద్రను అందించడంలో జాజికాయతో కలిపిన పాలు సహాయపడతాయి. దీంతో కీళ్ల నొప్పుల నుంచి కూడా ఉపశమనం లభిస్తుంది. జాజికాయను పాలలో కలిపి తాగడం వల్ల కలిగే ప్రయోజనాలు ఇప్పుడు తెలుసుకుందాం.. జాజికాయ.. ప్రతి వంటగదిలో తప్పక ఉండే మసాలా. ఆయుర్వేదంలో ఆరోగ్యానికి ఇది ఒక వరం అని చెప్పబడింది. జాజికాయను పాలలో కలిపి తాగడం వల్ల శరీరానికి ఎంతో శక్తిని అందించడంతో పాటు అనేక ప్రయోజనాలు కూడా ఉన్నాయి. జాజికాయను విటమిన్ల నిధి అని పిలుస్తారు. ఇందులో ఎక్కువ మొత్తంలో ఐరన్, అనేక రకాల యాంటీ ఆక్సిడెంట్లు ఉన్నాయి. ఫాస్ఫరస్, కాపర్, మెగ్నీషియం సహా అనేక రకాల పోషకాలు ఇందులో లభిస్తాయి. దీన్ని పాలలో కలిపి సేవిస్తే కీళ్లనొప్పుల సమస్య నుంచి ఉపశమనం పొందడమే కాకుండా అనేక రకాల పొట్ట సంబంధిత సమస్యలను దూరం చేస్తుంది. జాజికాయను పాలలో కలిపి తాగడం వల్ల గుండె ఆరోగ్యంగా ఉంటుంది. కాలేయం కూడా ఆరోగ్యంగా ఉంటుంది. జాజికాయలో క్యాన్సర్ నిరోధక గుణాలు ఉన్నందున, పాలతో కలిపి తాగడం వల్ల క్యాన్సర్ వంటి వ్యాధుల ముప్పు తగ్గుతుంది. రాత్రిపూట నిద్ర సరిగా పట్టని వారు, అలసటగా ఉన్నవారు ముఖ్యంగా జాజికాయ కలిపిన పాలు తాగాలి. ఇది మనస్సుకు ప్రశాంతతనిస్తుంది. మంచి నిద్రను అందిస్తుంది. అలసటను తొలగించడంతో పాటు, జాజికాయతో కూడిన పాలు కీళ్లు కండరాల నొప్పి నుండి ఉపశమనాన్ని అందిస్తుంది.

# కొల్హాపూర్ మహాలక్ష్మీ ఆలయాన్ని సందర్శించిన చంద్రబాబు దంపతులు

● భార్య భువనేశ్వరితో కలిసి చంద్రబాబు పుణ్యక్షేత్రాల బాట





**గుంటూరు ,మే 16 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ లో ఎన్నికల పోలింగ్ ముగిసిన తర్వాత రాజకీయ పార్టీలు నేతలందరూ ఎవరికి వారు కాస్త రిలీఫ్ అవ్వాలని భావిస్తున్నారు. ఇందులో భాగంగా ఏపీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి విదేశీ పర్యటనకు ప్లాన్ చేసుకున్నారు. ఈ మేరకు తన పర్యటనకు సంబంధించి సిబిఐ అనుమతి కూడా తీసుకున్నారు. సీఎం జగన్ మే 17 నుండి జూన్ 1 వరకు ఫ్రాన్స్, స్విట్జర్లాండ్ లో కుటుంబ సమేతంగా పర్యటించనున్నారు. పవన్ కళ్యాణ్ సైతం భార్య అన్నా లెజ్నేవాతో కలిసి విదేశాలకు వెళ్లాలని ప్లాన్ చేసుకున్నారు. ఇక టీడీపీ అధినేత చంద్రబాబు ఎన్నికల పోలింగ్ ముగిసిన క్రమంలో పుణ్యక్షేత్రాల బాట పట్టారు. చంద్రబాబు ఆయన సతీమణి భువనేశ్వరితో కలిసి ప్రస్తుతం పుణ్యక్షేత్రాల సందర్శన చేస్తున్నారు. గురువారం టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు సతీసమేతంగా మహారాష్ట్రలో పర్యటించారు. చంద్రబాబు, నారా భువనేశ్వరి దంపతులు గురువారం కొల్హాపూర్ లోని శ్రీ మహాలక్ష్మి ఆలయాన్ని సందర్శించారు.

**షిరిడీ వెళ్లిన చంద్రబాబు దంపతులు :** కొల్హాపూర్ లోని శ్రీ మహాలక్ష్మి ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ పూజారులు చంద్రబాబు దంపతులకు ఆశీర్వచనం ఇచ్చి తీర్థ ప్రసాదాలు అందచేశారు. అనంతరం చంద్రబాబు, నారా భువనేశ్వరి షిరిడీలో సాయిబాబాని దర్శించుకోవడానికి బయలుదేరి వెళ్లారు. షిరిడీ సాయినాధుని దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు చేశారు. గతానికి భిన్నంగా చంద్రబాబు ఇటీవల కాలంలో ఎక్కువ ఎక్కువగా పూజలు, పునస్కారాలపైన ధ్యాస పెట్టినట్టుగా కనిపిస్తుంది. చంద్రబాబు జైలు నుండి బయటకు వచ్చాక తరచూ తీర్థయాత్రలు గత సంవత్సరం స్కిల్ డెవలప్మెంట్ కుంభకోణం కేసులో అరెస్ట్ అయిన చంద్రబాబు 53 రోజులపాటు జైల్లో ఉన్నారు. ఆ సమయంలో నారా భువనేశ్వరి అనేక ఆలయాల్లో చంద్రబాబు కోసం ప్రత్యేక పూజలు చేశారు. ఇక చంద్రబాబు జైలు నుంచి బయటకు వచ్చిన తర్వాత వెంటనే తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. ఆ తర్వాత తరచుగా పుణ్యక్షేత్రాలను సందర్శిస్తున్నారు.

# ఏపీ ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తిపై అనర్హత వేటు

● 1999, 2009లో కాంగ్రెస్ తరపున గురజాల ఎమ్మెల్యేగా గెలిచిన జంగాలి ● 2014 ఎన్నికల్లో వైసీపీ తరపున పోటీ చేసి ఓటమిపాలైన వైనం ● జంగాను ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీ చేసిన వైసీపీ



**వెలగపూడి,మే 16 (వార్తాప్రభ) :** ఏపీ ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తిపై అనర్హత వేటు పడింది. ఆయనపై వేటు వేస్తూ శాసనమండలి ఛైర్మన్ మోషేన్ రాజు నిర్ణయం తీసుకున్నారు. పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం ఆధారంగా ఆయన అనర్హత వేటు వేశారు. వైసీపీ తరపున గెలిచిన జంగా కృష్ణమూర్తి టీడీపీలో చేరారు. దీంతో, ఆయనపై శాసనమండలి ఛైర్మన్ కు వైసీపీ ఫిర్యాదు చేసింది. పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం ప్రకారం విచారణ జరిపి, కృష్ణమూర్తిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో కోరింది. ఈ క్రమంలో విచారణ జరిపిన మండలి ఛైర్మన్ చివరకు కృష్ణమూర్తిపై వేటు వేశారు. 1999, 2009లో పల్నాడు జిల్లా గురజాల కాంగ్రెస్ ఎమ్మెల్యేగా కృష్ణమూర్తి గెలిచారు. అనంతరం వైసీపీలో చేరి 2014 ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయారు. ఆ తర్వాత వైసీపీ ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీ అయ్యారు. వైసీపీలో ఉన్న సమయంలో విప్ గా కూడా పని చేశారు. ఎన్నికల ముందు ఆయన టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. వైసీపీని వీడక ముందే ఆయనను విప్ పదవి నుంచి తొలగించడం గమనార్హం..

**నాపై అనర్హత వేటు కక్షపూరిత చర్య : జంగా కృష్ణమూర్తి..** ఎమ్మెల్సీగా ఉన్న తనపై అనర్హత వేటు వేయడం కక్షపూరిత చర్య అని టీడీపీ నేత జంగా కృష్ణమూర్తి ఆరోపించారు. మౌఖికంగా తన వివరణ తీసుకోకుండానే అనర్హత వేటు వేశారన్నారు. దీన్ని వెనుకబడిన వర్గాలపై తీసుకున్న చర్యగా భావిస్తున్నట్లు చెప్పారు. "ఎమ్మెల్సీ పదవి నాకు వ్యక్తిగతంగా కాదు..నా బీసీ వర్గాలకు ఇచ్చింది. మండలి ఛైర్మన్‌పై ఒత్తిడి తెచ్చి అనర్హత వేటు వేయించారు. వైసీపీ బీసీ నాయకత్వాన్ని అణగదొక్కే ప్రయత్నం చేసింది. ఆ పార్టీలో బీసీలను వాడుకొని వదిలేస్తారని వ్యాఖ్యానించారు. వైసీపీ తరపున ఎమ్మెల్సీగా ఎన్నికైన జంగా కృష్ణమూర్తి ఇటీవల ఆ పార్టీని వీడి తెదేపాలో చేరారు. ఈ నేపథ్యంలో పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం కింద అనర్హత వేటు వేయాలని మండలిలో వైసీపీ విప్ లేళ్ల అప్పిరెడ్డి ఇచ్చిన ఫిర్యాదుపై శాసనమండలి ఛైర్మన్ కొయ్యే మోషేనురాజు విచారణ నిర్వహించారు. కృష్ణమూర్తిపై అనర్హత వేటు వేస్తూ బుధవారం అర్ధరాత్రి గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేశారు.

# జి.కొండూరు మండలంలో ఎన్డీఏ కూటమి అభ్యర్థి విస్తృత పర్యటన

● పలు గ్రామాల్లో పార్టీ ముఖ్య నేతలతో సమీక్షా సమావేశాలు నిర్వహించిన ఎమ్మెల్యే వసంత







**జి.కొండూరు,మే 16 (వార్తాప్రభ) :** మండలంలోని పలు గ్రామాలలో ఎన్డీఏ కూటమి అభ్యర్థి, స్థానిక శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ గురువారం విస్తృత పర్యట న చేశారు.జి.కొండూరు, చేగిరెడ్డిపాడు, వెల్లటూరు, కోడూరు, చిన నందిగామ, గుర్రాజుపాలెం, కుంటముక్కల,వెంకటాపురం గ్రామాల్లో వసంత పర్యటించారు. ఆయా గ్రామాలలో పార్టీ ముఖ్య నేతలు, కార్యకర్తలు ఎమ్మెల్యే కృష్ణ ప్రసాద్ ను స్వాగతించగా ఆయన ప్రతి ఒక్కరిని అప్యాయంగా పలకరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణ ప్రసాద్ పార్టీ నాయకులు కార్యకర్తలతో సమీక్ష సమావేశాలు నిర్వహించారు.రెండు నెలలు పాటు తన కోసం,పార్టీ గెలుపుకోసం శ్రమించిన నాయకులు కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలియజేశా రు.ఈ కార్యక్రమంలో జనసేన, బిజెపి తెలుగుదేశం పార్టీ నాయకులు, స్థానిక పార్టీ శ్రేణులు హాజరయ్యారు.

# కార్యకర్తలకు, నేతలకు వెనిగండ్ల రాము ధన్యవాదాలు





**గుడివాడ,మే 16 (వార్తాప్రభ) :** స్థానిక ఏలూరు రోడ్ లోని తెలుగుదేశం కార్యాలయం "ప్రజావేదిక"లో గుడివాడ అసెంబ్లీ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థి వెనిగండ్ల రాము గురువారం ఉదయం 36 వార్డుల్లోని టిడిపి నేతలు, కూటమి పక్షాలైన జనసేన, బిజేపి నేతలు, కార్యకర్తలతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వెనిగండ్ల మాట్లాడుతూ మనం పడిన శ్రమ, కష్టం వృధాపోదన్నారు. తెలుగుదేశం పార్టీని గుడివాడ అసెంబ్లీ నియోజకవర్గంలో విజయపధాన నడిపించేందుకు మీరు చేసిన కృషి వెలకట్టలేమన్నారు. కార్యకర్తలు మరియు నేతలతో పోలింగ్ సరళిని క్షుణ్ణంగా అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అర్బన్ బ్యాంక్ ఛైర్మన్ పిన్నమనేని బాబ్జీ, మున్సిపల్ మాజీ ఛైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, జనసేన ఇన్‌ఛార్జ్ బూరగడ్డ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గుడివాడ అసెంబ్లీ నియోజకవర్గం నుండి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి వెనిగండ్ల రాము అత్యధిక మెజార్టీతో గెలుస్తున్నారని, అసెంబ్లీలోకి అడుగుపెట్టడం ఖాయమని పార్టీ కార్యకర్తలు ఢంకా భజాయించి చెప్పారు.

# రాష్ట్రంలో డెంగ్యూ నివారణకు పటిష్టమైన చర్యలు

● వైద్య ఆరోగ్య శాఖ స్పెషల్ సియస్ ఎం.టి.కృష్ణ బాబు




**అమరావతి,మే 16 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో గెంగ్యూ నివారణకు వైద్య ఆరోగ్య శాఖ పటిష్టమైన చర్యలు తీసుకుంటోందని ఆ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఎం.టి.కృష్ణ బాబు అన్నారు. గురువారం జాతీయ డెంగ్యూ దినోత్సవం సందర్భంగా వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో డెంగ్యూ వ్యాధి పై పోస్టర్స్ ను స్పెషల్ చీఫ్ సెక్రటరీ కృష్ణ బాబు గురువారం మంగళగిరి ఎపిఐఐసి టవర్స్ ఏడో ఫ్లోర్ కాన్ఫరెన్స్ హాలులో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలి వెల్ఫేర్ డాక్టర్ వెంకటేశ్వర్ , డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ డాక్టర్ పద్మావతి , డిసీజ్ కంట్రోల్ ప్రోగ్రాం అడిషనల్ డైరెక్టర్ డాక్టర్ సుబ్రమణ్యేశ్వరి , నేషనల్ హెల్త్ మిషన్ స్టేట్ ప్రోగ్రామ్ మేనేజర్ డాక్టర్ దుంపల వెంకట రవి కిరణ్ , ఎన్వీబీడీసీబీ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్పెషల్ చీఫ్ సెక్రెటరీ కృష్ణ బాబు మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ ఆసుపత్రులతో పాటు ఆరోగ్యశ్రీ నెట్వర్క్ ఆసుపత్రులలో అనుమానస్పద డెంగ్యూ జ్వరాల రక్త నమూనాలను సేకరించి రాష్ట్ర వ్యాప్తంగా వున్న 54 డెంగ్యూ నిర్ధారణ కేంద్రాల్లో పరీక్షించి తగు చికిత్స, నివారణా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమీషనర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ మాట్లాడుతూ రానున్న వర్షాకాలాన్ని దృష్టి లో ఉంచుకుని దోమల ద్వారా వచ్చే వ్యాధుల పై ప్రజలకు వివిధ మాధ్యమాల ద్వారా పూర్తి అవగాహన కల్పించాలన్నారు.

# రైతు రుణమాఫీపై స్పష్టత ఇవ్వాల్సిందే.. : బిజేపీ నేత ప్రభాకర్



**హైదరాబాద్, మే 16 (వార్తాప్రభ) :** రైతుల విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్లక్ష్యంగా వ్యవహరించారని బీజేపీ నేత ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ విమర్శించారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. రైతులు అనేక రకాలుగా పంటనష్టపోయారన్నారు. నష్టపోయిన రైతులకు ఆదుకుంటామని మొక్కుబడిగా చెప్పిన ప్రభుత్వం ఆ తరువాత పట్టించుకోలేదన్నారు. అనేక మండలాల్లో ధాన్యం కొనుగోలు ప్రారంభించలేదన్నారు. బోనస్‌పై ఇప్పటి వరకు రాష్ట్ర ప్రభుత్వం మాట్లాడటం లేదని అన్నారు. గతంలో కేసీఆర్ రుణమాఫీ చేస్తానని పదేళ్ల పాటు నాన్చారని.. పదేళ్ల తరువాత కూడా ఇప్పటికీ రుణమాఫీ కాకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. రైతులకు రుణ మాఫీ చేసేందుకు కొత్తగా కార్పోరేషన్ ఏర్పాటు చేస్తామని చెబుతున్నారని.. కార్పోరేషన్ ద్వారా అప్పు చేసేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం ఎఫ్ఆర్బీఎంకు మించి రుణాలు తీసుకుందని.. రుణమాఫీ ఎలా చేస్తారో స్పష్టత ఇవ్వలేక పోతున్నారని వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఫసల్ భీమా నిధులు కూడా విడుదల చేయలేదన్నారు. రాష్ట్రంలో వ్యవసాయం సంక్షోభం దిశగా అడుగులు వేస్తోందన్నారు. రైతాంగ సమస్యలు, వ్యవసాయ సంక్షోభంపై అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఉచిత విద్యుత్‌ను రేవంత్ రెడ్డి నీరుగారుస్తున్నారని మండిపడ్డారు. మంత్రులు సబ్ స్టేషన్‌లలో పర్యటించి విద్యుత్ సరఫరా విషయాలు తెలుసుకోవాలని హితవుపలికారు. కాంగ్రెస్, బీఆర్ఎస్‌ల మధ్య బంధం ఎన్నికల్లో బయటపడిందన్నారు. ఓటుకు నోటు కేసులో రేవంత్ రెడ్డిని కేసీఆర్ కాపాడారని తెలిపారు. బీజేపీ గెలుపు అడ్డుకునేందుకు ఫోన్ ట్యాపింగ్ కేసులో కేసీఆర్‌ను రేవంత్ రెడ్డి కాపాడుతున్నారని బీజేపీ నేత ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ వ్యాఖ్యలు చేశారు.

# ఛాంబర్ ఆఫ్ కామర్స్ నేత చక్కాకు సతీవియోగం

● సుబ్బలక్ష్మికి వైశ్య సంఘాల, నాయకుల నివాళి..

● చక్కా కుటుంబ సభ్యులను పరామర్శించిన వెనిగండ్ల రాము..



కీ॥శే॥ స్వర్గీయ శ్రీమతి చక్కా సుబ్బలక్ష్మి గారు

**గుడివాడ,మే 16 (వార్తాప్రభ) :** ఛాంబర్ ఆఫ్ కామర్స్ నాయకులు, చక్కా చెన్నకేశవరావు సతీమణి సుబ్బల క్ష్మి (63) బుధవారం మధ్యాహ్నం కన్నుమూశారు. చెన్నకేశవరావు దంపతులకు కుమారుడు, కుమార్తె ఉన్నారు. సుబ్బలక్ష్మి మృతి పట్ల పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు జవ్వాజి గంగరాజు, ప్రధాన కార్యదర్శి నారాయణ మురళీకృష్ణ, అర్యవైశ్య కళ్యాణ మందిర నిర్వహణ సంఘం అధ్యక్షుడు పోకూరి మోహనరావు, ప్రధాన కార్యదర్శి తిరివీధి శ్రీరాములు, కోశాధికారి పేర్ల వెంకట సుబ్బారావు, అమ్మ కనస్ట్రక్షన్స్ అధినేత మాటూరి రంగనాథ్, షాలిమార్ వీడియోస్ అధినేత గోకవరపు నగేష్, వాసవీ క్లబ్ నాయకులు గాదె మోహన్‌బాబు, తిరివీధి వెంకట సుబ్బారావు, బచ్చు జగన్ వెంకట మురళీకృష్ణ, ఛాంబర్ ఆఫ్ కామర్స్ నాయకులు తాడిపర్తి వెంకటరమణ, వైశ్య ప్రముఖులు గజపల్లి బాలకృష్ణ, కొత్త మురళీకృష్ణారావు, కొత్త వీరయ్య, బొగ్గరపు తిరపతయ్య, కొనకళ్ళ సీతయ్య, గోకవరపు సునీల్, కొత్త సుబ్బారావు, ఘంటసాల అరవింద్, యెండూరి బాలాజీ, యక్కలి మణిదీప్, దోసపాటి హరిప్రసాద్, కాళేపల్లి బాలాజీ లు సంతాపం వెలిబుచ్చారు.

# పార్టీ కోసం పనిచేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు -బొర్రా కిరణ్



**మైలవరం,మే 16 (వార్తాప్రభ) :** సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో ఎన్టీఆర్ జిల్లా, మైలవరం నియోజక వర్గ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడి పనిచేసిన పార్టీ నాయకులు, కార్యకర్తలకు అలాగే వామ పక్ష సిపిఎం, సీపీఐ నాయకులకు కార్యకర్తలకు మైలవరం నియోజకవర్గం నుంచి ఇండియా వేదిక బలపరిచిన మైలవరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బొర్రా కిరణ్ గురువారం ఒక ప్రకటనలో ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ సాధారణ ఎన్నికల్లో అధికార మరియు ప్రతిపక్ష పార్టీ లు ఎన్నో ఆశలు చూపినా అటు వైపు కన్నెత్తి ఎత్తిచూడకుండా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మా వెంట ఉండి ప్రతి రోజు ప్రచారంలో పాల్గొని పోలింగ్ అయ్యేవరకు శ్రమించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియచేస్తున్నా నని బొర్రా కిరణ్ తెలియజేశారు.దేశం లో ఇండియా కూటమి అధికారంలోకి రానుందని తెలిపారు.ఎన్నికల ఫలితాల అనంతరం రాహుల్ గాంధీ, వైయస్ షర్మిలా రెడ్డి ల నాయకత్వంలో పార్టీ మరింత బలోపేతం కానుందని బొర్రా కిరణ్ అన్నారు.

# నూతన మందిర ప్రతిష్ఠ మహోత్సవము



**కృత్తివెన్ను,మే 16 (వార్తాప్రభ) :** ఆత్మాభిషేకము కలిగి దేవుని ఆరాధించాలని కపట మనసు లేకుండా దేవుడిని ఆరాధిస్తే దేవుడు తప్పకుండా ఆలకిస్తాడని పాస్టర్ పరిశుద్ధ రాజు పేర్కొన్నారు. మండలంలోని గరిసిపూడి పంచాయతీ దోమనగుంది గ్రామంలో అభిషక్తుని గాస్పల్ మినిస్ట్రీస్ పాస్టర్ రేవు ఇర్మియ ఆధ్వర్యంలో గురువారం నూతన మందిర ప్రతిష్ట మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ మహోత్సవంలో పాస్టర్ పరిశుద్ధరాజు, రెవరెండ్ బీ వి డానియల్ రాజ్, పాస్టర్ ఈ జేమ్స్ పాల్గొని నూతనంగా నిర్మించిన దేవుని మందిరాన్ని ప్రారంభించారు. అనంతరం దైవ సందేశాన్ని అందించారు. దేవుని ఆరాధించేటప్పుడు ఆత్మతోను సత్యముతోను ఆరాధించాలని వారి పేర్కొన్నారు. పరిశుద్ధమైన దేవుణ్ణి ప్రార్థించే సమయంలో అడిగినవన్నీ పొందుకున్నామనే విశ్వాసం కలిగి జీవించాలన్నారు. క్రైస్తవుడు అయినందుకు శత్రువుని సైతం ప్రేమిస్తూ పేదవారిని ఆదుకునే విధంగా ఉండాలని కోరారు. ఈ ఆరాధనలో కృత్తివెన్ను జడ్పిటిసి మైల రత్నకుమారి సుమధుర గీతాలు ఆలపించగా రవి దొడ్డనపూడి సంగీతాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో కృత్తివెన్ను బంటుమిల్లి కలిదిండి భీమవరం నరసాపురం మండలాల నుంచి పెద్ద ఎత్తున పాస్టర్లు విశ్వాసులు, గ్రామస్తులు సంఘ పెద్దలు సంఘవిశ్వాసులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు లయన్స్ క్లబ్ ప్రగతి వారిచే మజ్జిగ పంపిణీ

**గుడివాడ,మే 16 (వార్తాప్రభ) :** లయన్స్ క్లబ్ ప్రగతి గుడివాడ ఆధ్వర్యాన అక్కినేని నాగేశ్వరరావు కళాశాల విశ్రాంత తెలుగు శాఖాధిపతి డా॥ కొడాలి సోమసుందరరావు, విజయలక్ష్మి దంపతుల కోడలు కొడాలి శరణ్యా ప్రియదర్శిని (వెన్నెల) పుట్టిన రోజు సందర్భంగా సేవా కార్యక్రమం నిర్వహించనున్నట్లు లయన్స్ క్లబ్ ప్రగతి అధ్యక్షుడు వై. రవీంద్రనాధ్ తెలిపారు. శుక్రవారం ఉదయం 11 గంటలకు స్థానిక నెహ్రూ చౌక్ లోని వరలక్ష్మి క్లాత్ షోరూం ఎదురుగా మజ్జిగ పంపిణీని నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమానికి లయన్స్ ప్రగతి సభ్యులు, వివిధ స్వచ్ఛంద సంస్థల నేతలు, ఆత్మీయులు తప్పక విచ్చేయాలని నిర్వాహకులు కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జేసీరెట్స్ పూర్వాధ్యక్షులు తాడిపర్తి సుజాత హాజరు కానున్నారు.

# పదివేల పైచిలుకు మెజారిటీతో ఉప్పాల రాము విజయం ఖాయం

● మాజీ ఎంపీపీ బొడ్డు శ్యామలాదేవి దీమా



**పెడన,మే 16 (వార్తాప్రభ) :** పెడన నియోజకవర్గం నుంచి వైసీపీ అభ్యర్థి ఉప్పాల రమేష్ (రాము ) పదివేల ఓట్లు మెజారిటీతో విజయం సాధించటం ఖాయం అని వైసిపి నాయకురాలు మాజీ ఎంపీపీ బొడ్డు శ్యామలాదేవి ధీమా వ్యక్తం చేశారు. ఈ మేరకు గురువారం నాడు ఆమె ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. అలాగే రాష్ట్రంలో కూడా వైయస్ జగన్మోహన్ రెడ్డి రెండవసారి ముఖ్యమంత్రి కావడం తధ్యం అన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చెప్పినట్టుగానే రాష్ట్రంలో 150 సీట్లు పైగాగెలవడం ఖాయమన్నారు. ప్రభుత్వ ద్వారా సంక్షేమ పథకాలు లబ్ధి పొందిన మహిళలు నిశ్శబ్ద ఓటింగ్ వేశారని అన్నారు. చంద్రబాబు నాయుడు మేనిఫెస్టో చూసిన తర్వాత ఉద్యోగుల్లో కూడా భ్రమలు తొలగిపోయాయని చెప్పారు. టిడిపి జనసేన కలిసినప్పటికీ వచ్చింది బలం కాదని అది కేవలం వాపు మాత్రమేనని శ్యామల ఎద్దేవా చేశారు.


# విలేకరులుకావలెను

ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో విస్తరించి ఉన్న "వార్తా ప్రభ" తెలుగు దిన పత్రిక కు జర్నలిజంపై ఆసక్తి, ప్రజా సమస్యలు మరియు వాటి పరిష్కార మార్గాలపై అవగాహన ఉన్న వారు అసెంబ్లీ వారీగా విలేకరులుగా పని చేయుటకు కావలెను. జర్నలిజం లో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత. ఆసక్తిగలవారు బయోడేటా తో ఈ కింది నెంబర్ లో సంప్రదించగలరు.

సెల్ : 9347993188


Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188